## ప్రజావాణిలో 63 వినతుల స్వీకరణ : కలెక్టర్

**సంగారెడ్డి మున్సిపాలిటీ , ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమం ద్వారా వచ్చిన మొత్తం 63 దరఖాస్తులను అత్యంత ప్రాధాన్యంతో పరిశీలించి పరిష్కరించాలని జిల్లాకలెక్టర్ ప్రావీణ్య అధికారులకు ఆదేశించారు. సోమవారం ప్రజావాణిలో ప్రజల నుండి వివిధ సమస్యలు, వినతులను స్వీకరించి సంబంధిత శాఖల అధికారులకు పంపించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లా నుండి ప్రజలు నమ్మకంతో తమ సమస్యలను ప్రజావాణి ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నారని, వాటి పరిష్కారంలో ఎలాంటి ఆలస్యం జరగకూడదని స్పష్టం చేశారు. ప్రతి దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి నిర్ణీత గడువులో పరిష్కారం చూపాలని అధికారులకు సూచించారు.సంక్షేమం, రెవిన్యూ, వ్యవసాయం, గృహనిర్మాణం, మార్కెటింగ్, ఎంప్లాయ్మెంట్ తదితర శాఖలకు సంబంధించిన వినతులను అధికారులు ప్రత్యేక దృష్టితో తీసుకుని వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తులపై నిర్లక్ష్యం చూపకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పాండు, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, వివిధ శాఖల జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

## జడ్‌పిహెచ్‌ఎస్ స్కూల్ స్థలాన్ని రక్షించాలి

### కలెక్టర్‌కు పూర్వ విద్యార్థుల వినతి

**పటాన్‌చెరు, ఏప్రిల్ 13 (ప్రభాత వార్త) :** దశాబ్దాల చరిత్ర కలిగిన పటాన్‌చెరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్థలాన్ని రక్షించాలని కోరుతూ 1995 బ్యాచ్ పూర్వ విద్యార్థులు సంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా 1995 బ్యాచ్ పూర్వ విద్యార్థి, టెలికం బోర్డు మెంబర్ బైండ్ల కుమార్ మాట్లాడుతూ పటాన్‌చెరు జడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాల ఆస్తులు, భవనాలను అర్ధరాత్రి వేళ దొంగచాటుగా కూల్చివేయడం ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి అని అన్నారు. పాఠశాల స్థలాన్ని వెంటనే రక్షించి అక్కడే తిరిగి పాఠశాల నిర్మించాలని, ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టాలని కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. ఈ విషయంపై కలెక్టర్ సానుకూలంగా స్పందించి స్థలాన్ని రక్షించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యువజన వికాసమితి అధ్యక్షుడు బొడ్డు విజయకుమార్ షణ్ముఖ, 1995 బ్యాచ్ పూర్వ విద్యార్థులు పులి విష్ణు, బొమ్మ ప్రభు, గడ్డమీది బాలకుమార్, కొమరగూడెం బాలకృష్ణ, శంభారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



దుద్దెడలోని పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ హైమావతి

## పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా చూడాలి

### సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి

**కొండపాక, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :** మండలపరిధిలోని దుద్దెడలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని సోమవారం ఆమె ఆకస్మీకంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 14న మొదలైన పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా సాగుతున్నయని తెలిపారు.మిగిలిన పరిక్షలను ఇదే విధంగా ప్రశాంతంగా జరిగేలా చూడలని ఆమె సూచించారు. ఈ నెల 15, 16న నిర్వహించే లాంగ్వేజ్ పరీక్షాలు ముగిసిపోతున్నాయని అందుకొసం తగిన జాగ్రత్తలు తీసుకొవాలని విద్యా శాఖ అధికారులను అమె అదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలన్నారు.

**రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి...**

కొండపాక, ఏప్రిల్ 13, ప్రభాతవార్త : రోడ్డు భద్రత నియమాలను పాటించాలని వాహనదారులకు జిల్లా కలెక్టర్ హైమావతి సూచించారు. సోమవారం కొండపాకలో నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగమైన అరైన్ అలైవ్ కార్యక్రమానికి అమె ముఖ్యతిథిగా హాజరై మాట్లాడారు. ఈ నెల 13నుండి 18 వరకు రోడ్డు భద్రత వారంగా అరైవ్ అలైవ్ కార్యక్రమం చేపట్టనున్నట్లు అమె తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రల వాహనదారులు సీటుబెల్ట్ ధిరించాలని కోరారు. గ్రామస్థాయిలో రహదారి భద్రతను బలోపేతం చేసేందుకు సర్పంచ్, ఎఎన్ఎం, సమాఖ్య సభ్యులు, వార్డుసభ్యులతో ప్రత్యేక కమిటీలను ఏర్పాటుచేయనున్నట్లు తెలిపారు. మైనర్లకు వావానాలు ఇవ్వరాదని, మద్యం తాగొ వాహనాలు నడపరాదని హెచ్చరించారు. అరైవ్ అలైవ్ కార్యక్రమం గోడపత్రికను అమె అవిష్కరించారు. అంతకుముందు గ్రామస్తులతో రోడ్డ భద్రత నిమమాలు పాటించాలని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఆర్డీవో శంకర్‌నారాయణ, సర్పంచ్ మంచాల నవీనా శ్రీనివాస్, ఎంవిఐ, తహసీల్దార్ మల్లికార్జున్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే 'ప్రజావాణి'

### అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**



దరఖాస్తులను స్వీకరిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్

ప్రజా సమస్యలు సత్వర పరిష్కారానికి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ అన్నారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి మాట్లాడారు. దరఖాస్తుదారులకు సత్వరం న్యాయంచేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 235 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. దరఖాస్తుదారులకు న్యాయంచేసి తిరిగి దరఖాస్తు పెట్టుకోకుండా సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించడంలో నిర్లక్ష్యంచేస్తే చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో డిఆర్వో నాగరాజమ్మ, ఏవో రాజ్‌కుమార్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మహిళలకు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత ప్రధాని మోడీదే : ఎంపి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

మహిళలకు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత ప్రధాని మోడీకే దక్కుతుందన్నారు. మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో సోమవారం బిజెపి ఆధ్వర్యంలో నారీ శక్తి వందన్ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ హైస్కూల్ గ్రౌండ్ నుంచి ప్రారంభమై పాత బస్టాండు వరకు సాగింది. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మెదక్ ఎంపి రఘునందన్‌రావు పాల్గొని మాట్లాడారు. మహిళలకు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత ప్రధాని మోడీకే దక్కుతుందన్నారు. బిజెపిలో మహిళలకు ప్రాధాన్యత లేదని సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడడం సరికాదన్నారు. రాష్ట్రపతిగా ద్రౌపది ముర్ము, ఢిల్లీకి సిఎంగా రేఖ గుప్త, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా నిర్మలా సీతారామన్‌కు అవకాశం ఇచ్చిందన్నారు. యూపిఎ చైర్ పర్సన్‌గా సోనియాగాంధీ ఉన్న సమయంలో మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు చేయలేదని గుర్తు చేశారు. హైదారాబాద్ మాజీ మేయర్ బండ కార్తికరెడ్డి మాట్లాడుతూ వికసిత్ భారత్ నేటీ విద్యార్థులు భాగస్వాములు కావాలన్నారు. 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లు చరిత్రాత్మకం అన్నారు. కార్యక్రమంలో హైదారాబాద్ మాజీ మేయర్ బండ కార్తికరెడ్డి, జిల్లా బిజెపి అధ్యక్షులు బైరి శంకర్ ముదిరాజ్, బాసంగారి వెంకన్న విభీషన్‌రెడ్డి, సంతోష్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.పాల్గొన్నారు.



నారీశక్తి వందన్ ర్యాలీ నిర్వహిస్తున్న ఎంపి రఘునందన్‌రావు

## ప్రమాదాల నివారణకు కలిసికట్టుగా కృషి చేద్దాం

### సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య




మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య

**సంగారెడ్డి మున్సిపాలిటీ, ఏప్రిల్ 13, ప్రభాతవార్త**

రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి కలిసికట్టుగా కృషి చేయాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పిలుపునిచ్చారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం కలెక్టర్ చాంబర్లో ట్రాఫిక్ నిబంధనలకు సంబంధించిన అవగాహన పోస్టర్లను ఆమె ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలను పాటించడం ముఖ్యమన్నారు. ప్రమాదాలు సంభవించిన సమయంలో క్షతగాత్రులకు తక్షణ సహాయం అందించేందుకు ప్రజలు ముందుకు రావాలని సూచించారు. ప్రమాద బాధితులకు సహాయం చేసిన వారికి ప్రభుత్వం 'రహ్‌వీర్' పథకం కింద రూ.25,000 వరకు ఆర్థిక ప్రోత్సాహకాన్ని అందజేస్తుందని తెలిపారు. జిల్లాలో 'అరైవ్-అలైవ్' కార్యక్రమం ద్వారా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో జిల్లా రవాణాధికారి అరుణ, రవాణా శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**రోడ్డు ప్రమాదాల నియంత్రణ అందరి బాధ్యత...**

**సంగారెడ్డి మున్సిపాలిటీ, ఏప్రిల్ 13, ప్రభాతవార్త**

రోడ్డు ప్రమాదాల నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని 24, 26, వార్డుల్లో పోలీస్, మున్సిపల్‌శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన అరైవ్ - అలైవ్' కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల వల్ల అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల్లో అవగాహన పెంపొందించి వారిని భాగస్వాములుగా చేసుకునే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అరైవ్ - అలైవ్ కార్యక్రమాన్ని అమలు చేస్తుందన్నారు. వాహనదారులు హెల్మెట్‌ను ధరించాలని, కారులో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ ధరించడం తప్పనిసరి అని సూచించారు. ఎస్పీ పరతోష్‌పంకజ్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని శాఖల సమన్వయంతో చర్యలు చేపడుతున్నామన్నారు. ముఖ్యంగా హైవేలపై ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని, సంవత్సరానికి 400 మందికి పైగా ప్రాణాలు కోల్పోతున్నారని చెప్పారు. సంగారెడ్డిలో మైనర్లు డ్రైవింగ్ చేయడంవల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. అడిషనల్ కలెక్టర్ పాండు మాట్లాడుతూ, మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా పెద్దలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలతో రోడ్డు ప్రమాదాల నివారణకు కట్టుబడి పనిచేస్తామని ప్రతిజ్ఞ చేయించారు.

అనంతరం హెల్మెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ వనిత సంతోష్, సబ్ కలెక్టర్ ఉమాహారతి, కౌన్సిలర్లు, పోలీస్ అధికారులు, ప్రజలు, యువత పాల్గొన్నారు.

## చెరువుల్లోకి కాలుష్య జలాలు వదిలితే భరతం పడతాం

### కాలుష్య కారక పరిశ్రమలకు ఎమ్మెల్యే జీఎంఆర్ అల్టిమేటం



అయ్యప్ప చెరువు పరిశీలిస్తున ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**జిన్నారం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :** ప్రజలకు ఉపాధి లభిస్తుందని పరిశ్రమల స్థాపనకు స్వాగతం పలికితే, నేడు అవే పరిశ్రమలు ప్రజల ప్రాణాలు తీస్తూ ప్రతి రోజు కాలపూట విషాన్ని వెదజల్లుతున్నాయని, తీరు మార్చుకోకపోతే ప్రజల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి హెచ్చరించారు. గడ్డపోతారం మున్సిపల్‌పరిధిలోని చెట్ల పోతారం పరిధిలో గల అయ్యమ్మ చెరువు పరిస్థితిపై సోమవారము ఉదయం మున్సిపల్ పాలకవర్గం సభ్యులు, వివిధ శాఖల అధికారులతో కలిసి చెరువు కట్టపైనే ఎమ్మెల్యే జీఎంఆర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చెరువులో కాలుష్య జలాలు కలవడం మూలంగా ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే జీఎంఆర్ కు తెలిపారు. ప్రతి రోజు ప్రత్యక్ష నరకం అనుభవించడంతోపాటు, క్యాన్సర్ లాంటి వ్యాధులు సోకి ఆర్థికంగా, మానసికంగా, ఆరోగ్యపరంగా బతుకులు ఛిద్రమవుతున్నాయని వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కాలుష్య సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని విన్నవించారు. అనంతరం ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ గడ్డపోతారం పరిధిలో పరిశ్రమల ఏర్పాటు ద్వారా స్థానికులకు ఉపాధి లభించడంతోపాటు ప్రజలు ఆర్థిక అభ్యున్నతి సాధిస్తారని పరిశ్రమల ఏర్పాటుకు అంగీకారం తెలిపితే నేడు అవే పరిశ్రమలు నిబంధనలు ఉల్లంఘిస్తూ స్థానిక చెరువులను తమ రసాయన జలాలతో కాలుష్యం చేస్తూ ప్రకృతిని విధ్వంసం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే అంశంపై వివిధ సందర్భాల్లో తీరు మార్చుకోవాలని పరిశ్రమల యాజమాన్యాలకు సైతం సూచించినప్పటికిని,ఎలాంటి మార్పు కనిపించడం లేదని అసహనం వ్యక్తం చేశారు. చెరువుల్లోకి కాలుష్య జలాలు వదలడం మూలంగా స్థానికంగా వ్యవసాయ రంగం పూర్తిగా విధ్వంసం కావడంతోపాటు పశుపక్షాదులు ప్రాణాలు కోల్పోతున్నాయని తెలిపారు. మహిళలకు వివిధ రకాల క్యాన్సర్లు సోకి నరకయాతన అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాలను వదిలివేసి వలసలు వెళ్లాల్సిన పరిస్థితిలు ఉత్పన్నమవుతున్నాయని తెలిపారు. ప్రజల కోసం ఎలాంటి పోరాటానికైనా సిద్ధమని, అవసరమైతే కాలుష్య పరిశ్రమలను తరిమికొడతామని హెచ్చరించారు. కాలుష్యాన్ని అరికట్టాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాలుష్యాన్ని వెదజల్లుతున్న పరిశ్రమల పై ప్రజలు నేరుగా ఫిర్యాదులు ఇస్తున్నప్పటికీ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. మీ నిరక్ష్యం, చేతగానితనం మూలంగానే పరిశ్రమలు విచ్చలవిడిగా కాలుష్యాన్ని వెదజల్లుతున్నాయని అన్నారు. అయ్యమ్మ చెరువు కాలుష్య సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోబోతున్నట్లు ఆయన తెలిపారు. చెట్ల పోతారం నుండి కిష్టాయపల్లి, గండి చెరువు, కృష్ణారెడ్డిపేట చెరువు మీదుగా నక్క వాగు వరకు 6 ఫీట్ డయా పైపు లైన్ నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. చెరువు పరిధిలో కట్టుదిట్టమైన ఫెన్సింగ్ నిర్మాణం చేసి పశువులు వెళ్లకుండా చర్యలు తీసుకోబోతున్నట్లు తెలిపారు. స్థానికంగా కాలుష్యాన్ని వెదజల్లుతున్న 14 పరిశ్రమలపై ప్రభుత్వానికి ఫిర్యాదు చేయబోతున్నట్లు తెలిపారు.ప్రస్తుతానికి అయ్యప్ప చెరువులోని కాలుష్య జలాలను పూర్తిగా తొలగించనున్నట్లు తెలిపారు. ప్రజల ప్రాణాల కంటే విలువైనది ఏమీ లేదని, ఇకనుండి పరిశ్రమలు అప్రమత్తంగా ఉండాలని, కాలుష్య జలాలను వదిలితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ కాలుష్య జలాలను వదులుతున్న పరిశ్రమలు సీజ్ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పిసిబి ఈఈ కుమార్ పాఠక్, నీటిపారుదల శాఖ ఈఈ భీమ్, గడ్డపోతారం మున్సిపల్ చైర్మన్ సుష్మ గణేష్, వైస్ చైర్మన్ మహేందర్ గౌడ్, గడ్డపోతారం మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య, సీఐ రవీందర్ రెడ్డి, జిన్నారం మున్సిపల్ చైర్మన్ జనార్ధన్, సీనియర్ నాయకులు బాల్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, నరసింహ, ప్రకాష్ చారి, కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నీటి విడుదలతో రైతుల కళ్లల్లో ఆనందం : ఎమ్మెల్యే

**కొల్చారం ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** ఘనాపూర్ ఆనకట్టకు నీటి విడు దల జరగడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. రైతుల సమస్యలను అర్థం చేసుకుని నీటి విడుదలకు సహకరించిన అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఘనపూర్ ఆనకట్ట నుంచి నీటి విడుదలతో నియోజకవర్గంలోని రైతులకు ఎంతో ఊరట లభించింద న్నారు. ఇది రైతులు సాధించిన గొప్ప విజయమని పేర్కొన్నారు.

రైతుల ఐక్యత, పట్టుదల, నిరంతర ప్రయత్నాల ఫలితంగానే ఈ విజయాన్ని సాధించగలిగారని అన్నారు. భవిష్యత్తులోనూ రైతుల సంక్షేమం కోసం, వారి అవసరాలను తీర్చేందుకు తాను ఎప్పుడూ కట్టుబడి ఉంటానని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తెలిపారు.

## రాష్ట్రంలో ప్రజాపాలన కాదు.. రాక్షస పాలన

### మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు



మాట్లాడుతున్న హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

రాష్ట్రంలో సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో సాగుతుంది ప్రజాపాలన ప్రభుత్వం కాదు రాక్షస పాలన కొనసాగుతుందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. జిల్లా కేంద్రంలోని ముస్తాబాద్ చౌరస్తా విద్యుత్ డివిజన్ కార్యాలయం వద్ద తెలంగాణ విద్యుత్ ఆర్టిసన్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్మికుల సమ్మెకు ఆయన సోమవారం సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఆర్టిసన్ ఎంప్లాయిస్‌ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తామన్నారని తెలిపారు.కాంగ్రెస్ సర్కార్ రాగానే ఉద్యోగాలు ఇస్తామనిచెప్పి మోసం చేస్తుందన్నారు. డిసిఎం బట్టి విక్రమార్క పాదయాత్రలో పెద్ద పెద్ద హామీలు ఇచ్చారు కానీ అధికారంలోకి రాగానే పట్టించుకోవడం లేదన్నారు. అప్పులు తెచ్చి కమీషన్లు కొట్టడంమీద ఉన్న ప్రేమ ప్రజల మీద లేదన్నారు. కెసిఆర్ హయాంలో 24 గంటలు ఉచిత కరెంటు ఇస్తే రేవంత్‌రెడ్డి సర్కార్‌లో 12 గంటలు కూడా ఇవ్వడం లేదన్నారు.సిఎం రేవంత్‌రెడ్డి ఆర్టిజెన్స్ ఎంప్లాయిస్‌ను చర్చకు పిలవాలన్నారు. హైకోర్టు స్టే వచ్చిన ఆర్టిజన్స్ ఎంప్లాయిస్‌కు కెసిఆర్ హయాంలో జీతం పెంచడం జరిగిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు చేస్తున్న ప్రభుత్వానికి చీమకుట్టినట్లు లేదన్నారు.కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన మాట నిలబెట్టుకోకుంటే ఆర్టిసన్‌తో పాటు బిఆర్ఎస్ పార్టీ ప్రత్యేక్ష పోరాటం చేస్తుందన్నారు.

**ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకుంటున్నారు...**

ఆటో డ్రైవర్లు చాలా మంది ఆత్మహత్య చేసుకుంటున్నారని...ఉపాధి లేక కూలీ పనికి పోతున్నారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట లైట్ మోటార్స్ వెహికిల్ టాక్స్ డ్రైవర్స్‌కు నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సోమవారం ప్రారంభించి మాట్లాడారు. కాంగ్రెస్ సర్కార్ ఆటో డ్రైవర్లతో పాటు టాక్సీ డ్రైవర్లను ఇద్దరిని రోడ్డు మీదికి తెచ్చిందన్నారు. రేవంత్‌రెడ్డి సర్కార్ రాష్ట్ర అభివృద్ధి కంటే తమ ఆస్తుల అభివృద్ధి కోసం పనిచేస్తుందన్నారు. రాష్ట్రంలో ఎటు చూసినా కేసులు కూల్చుడు తప్ప ఇంకేమీ లేదన్నారు.టాక్స్‌లు పెంచి జనాల నుంచి ముక్కుపిండి పైసలు వసూలు చేస్తున్నారని తెలిపారు. లైట్ మోటార్స్ వెహికల్ డ్రైవర్స్ అందరికీ సొంత డబ్బులతో సహజ ప్రమాద బీమా రూ.10 లక్షల సౌకర్యం కల్పిస్తానని తెలిపారు. ఆయా కార్యక్రమాలలో ఆయనవెంట సూడా మాజీచైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి, బిఆర్ఎస్‌నాయకులు ఉన్నారు.



మురుగు నీరు పోవడానికి ఏర్పాటు చేస్తున్న కాలువ

'వార్త'కు స్పందన

## మురుగు కాలువలు ఏర్పాటు

**చిన్నశంకరంపేట, ఏప్రిల్ 13,ప్రభాతవార్త:** పట్టణంలో మెదక్-చేగుంట ప్రధాన రహదారిని ఆనుకుని మురుగు కాలువలు లేకపోవడంతో ఇళ్లలోని మురుగు నీరు రోడ్డుపై పారుతుంది. పాదాచారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సోమవారం 'వార్త'లో 'రోడ్డుపై పారుతున్న మురుగు నీరు... పట్టించుకునే నాధులేరి' అనే కథనం ప్రచురితమైంది. స్పందించిన పట్టణ పంచాయతి అధికారులు తాత్కాలికంగా మురుగు నీరు పోవడానికి కాలువలను ఏర్పాటు తవ్వించారు. సమస్య కొంత వరకు తీరిందని ప్రజలు తెలిపారు. అధికారులు త్వరగా పూర్తిస్థాయిలో మురుగు కాలువలను నిర్మించాలని వాహనదారులు, ప్రజలు కోరుతున్నారు.

### ట్రాఫిక్ సేఫ్టీపై అవగాహన

**గుమ్మడిదల ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన-ప్రజా ప్రణాళికలో భాగంగా అలైవ్ అరైవ్ కార్యక్రమం ద్వారా కానుకుంట గ్రామంలో ట్రాఫిక్ సేఫ్టీ అండ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం గుమ్మడిదల ఎస్సై లక్షి ్మకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా రహదారి భద్రతపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. వాహనదారులు హెల్మెట్ ధరించాలి, సీట్‌బెల్ట్ వినియోగించాలి, ట్రాఫిక్ నియమాలను పాటించాలని అధికారులు వివరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ పరమేశం, ఎంపీడీఓ ఉమాదేవి, జిన్నారం సీఐపీ రమణరెడ్డి, పాల్గొని గ్రామస్థులకు ట్రాఫిక్ నిబంధనలపై సూచనలు ఇచ్చారు.అలాగే రహదారి భద్రత ప్రతిఒక్కరి బాధ్యత అని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో కానుకుంట సర్పంచ్ పెంటారెడ్డి, ఉప సర్పంచ్ పాషా, నాయకులు అంజద్ ఖాన్, వార్డు నెంబర్లు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### విజేతలకు బహుమతుల అందజేత

**కోహెడ, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :**

కోహెడ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల బీసీ కాలనీ, ఎన్టీఆర్‌లో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని వ్యాసరచన, చిత్రపటాల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ప్రముఖ సంఘ సేవకులు, బాలల హక్కుల ప్రజావేదిక రాష్ట్ర అధ్యక్షులు వలస సుభాష్ చంద్రబోస్, ఎలసాని దర్గారెడ్డి, సామాజిక కార్యకర్త డాక్టర్ వెల్పుల శంకర్, హెచ్ఎం నారాయణ, గీత, శోభ, తిరుమల, మల్లేష్, సత్తయ్య, రవి, బాబు,మోహన్, విజయ్‌కుమార్,నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పరీక్ష తప్పడంతో విద్యార్థి ఆత్మహత్య

**మనూర్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షల్లో ఫెయిన అయిన విద్యార్థి చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకునన సంఘటన మండలపరిధిలోని ఎన్‌జి హుక్రానా గ్రామంలో చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే... ఎన్‌జి హుక్రానా గ్రామ ఉప సర్పంచ్ ప్రేమ్‌కుమార్ తనయుడు రమేష్ (17) నల్లవాగు గురుకులంలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం బైపిసిలో విద్యను అందుకుంటూ ఇటీవల పరీక్షలు రాయగా ఆదివారం ఫలితాలు వెలువడగా రమేష్ ఫెయిన్ అయ్యాడు. ఇంటర్‌లో ఫెయిల్ కావడంతో మనస్థాపానికి గురైన రమేష్ గ్రామ శివారులో మేడి చెట్టుకు ఉరివేసుకున ఆత్మహత్య చేసుకున్నాడు.

**విద్యార్థి అంతక్రియల్లో చంద్రశేఖర్‌రెడ్డి...**

మండల పరిధిలోని ఎన్‌జి హుక్రానా గ్రామ ఉప సర్పంచ్ ప్రేమ్‌కుమార్ తనయుడు రమేష్ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షల్లో ఫెయిల్ కావడంతో జీవితంపై విరక్తి చెంది చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుసుకున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి ప్రేమ్ కుమార్ నివాసానికి చేరుకుని పార్థివ దేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. చంద్రశేఖర్‌రెడ్డి వెంట నాయకులు గోపాల్, సంగారెడ్డి, మారుతి తదితరులు ఉన్నారు.

### ఇసుక డంప్ సీజ్



ఇసుక డంపును సీజ్ చేస్తున్న అధికారులు

**చిలిపిచెడ్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** అక్రమంగా నిచ్వేసిన ఇసుక డంప్లను అధికారులు సీజ్ చేశారు. సోమవారం రెవెన్యూ సిబ్బంది మం డల పరిధిలోని బండపో తుగల్ గ్రామాల్లో మంజీరా వాగు నుంచి అక్ర మంగా రవాణా చేసి, గ్రామాల్లో నిల్వ చేసిన ఇసుకను సీజ్ చేసినట్లు ఆర్ ఐ సునీల్ చౌహాన్ తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేయడం చట్టరీత్యా నేరమన్నారు. సీజ్ చేసిన ఇసుకను త్వరలోనే వేలం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి ఆనంద్,సర్వేయర్ రవి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

### ఇసుక అక్రమంగా తరలిస్తున్న వాహనాలు సీజ్

**పెద్దశంకరంపేట, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :** మండల పరిధిలోని వీరోజిపల్లి వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు. ఒక జెసిబిని సీజ్ చేసినట్లు తాసిల్దార్ ప్రభుదాస్ తెలిపారు. సోమవారం వీరోజిపల్లి వాగు వద్దకు తాసిల్దార్ ప్రభుదాస్ సిబ్బందితో పాటు వెళ్లగా అక్కడ వాగు నుండి అక్రమంగా జెసిబి సహాయంతో ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు.. జెసిబిని సీజ్‌చేసినట్లు ఆయన వివరించారు.. అక్రమంగా ఇసుకను తరలిస్తే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఆయన వెంట ఆర్ఐ రమేష్ జి పి ఓ రాధా కిషన్ ఉన్నారు.



సీజ్ చేసిన వాహనాలు

## పద్మానగర్ ఫేస్-1లో మంచినీటి కటకట

**-మంజీరా వాటర్‌వర్క్స్ ముందు ఆందోళన**



ఐడిపిఎల్‌లోని మంజీరాకార్యాలయం వద్ద ఆందోళన నిర్వహిస్తున్న పద్మానగర్ సంక్షేమసంఘం అధ్యక్షులు సత్తిరెడ్డి, సంక్షేమ సంఘం ప్రతినిధులు

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త**

కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలోని పద్మానగర్ ఫేస్‌ఒకటి వాసులు నీటిఎద్దడి తొలగించాలని రోడెక్కారు. సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేసేందుకు కాలనీ అధ్యక్షులు సత్తిరెడ్డినాయకత్వంలో పెద్ద ఎత్తున బస్తీలోని ఇంటింటికి తిరిగి నీటిఎద్దడిపై ప్రజల్ని చైతన్య పరిచి మంజీరా కార్యాలయానికి తరలిలారు. కాలనీలో నీటిఎద్దడి తొలగించాలంటూ ఐడిపిఎల్ చౌరస్తాలోగల వాటర్‌వర్క్స్ జనరల్ మేనేజర్ కార్యాలయానికి వెళ్లగా అక్కడవారికి ఖాళీకుర్చీలే దర్శన మివ్వడంతో తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. గతంలో ఫిర్యాదులు తీసుకునేందుకు కనీసం అధికారులైన దర్శనమిచ్చేవారని ఏకంగా ప్రజావాణిలో ఫిర్యాదు చేసేందుకు మంజీరాకార్యాలయానికి తరలి వచ్చినా అధికారులు కనిపించకపోవడంతో పెద్దఎత్తున ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా పద్మానగర్ ఫేజ్1 సంక్షేమసంఘం అధ్యక్షులు సత్తిరెడ్డి మాట్లాడుతూ గతకొన్ని నెలలుగా మంచినీటిఎద్దడితో పద్మానగర్‌వాసులు మంచి నీటిఎద్దడితో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ఆందోళన వ్యక్తంచేశారు. తక్షణం పద్మానగర్ ఒకటవఫేస్‌లో తలెత్తిన నీటిఎద్దడి నివారణకు జనరల్‌మేనేజర్ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆందోళనలో పద్మానగర్ ఫేజ్‌ఒకటి సంక్షేమ సంఘం అధ్యక్షులు సత్తిరెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షులు దయాకర్, ఉపాధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, కార్యదర్శి దేవేందర్‌రెడ్డి, సభ్యులు సత్యం, రమణారెడ్డిలతోపాటు బస్తీవాసులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## సత్తా చాటిన విద్యార్థులకు సత్కారం



రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులను సత్కరిస్తున్న అధ్యాపకులు

**జూబ్లీహిల్స్, ఏప్రిల్ 13, ప్రభాతవార్తః**

ఇంటర్మీడియట్ ఫలితాల్లో సత్తా చాటిన విద్యార్థులను బంజారాహిల్స్ ఉదయ్‌నగర్‌లోని శ్రీ సరస్వతి జూనియర్ కాలేజీ నిర్వాహకులు సత్కరించారు. తాజాగా విడుదలైన ఫలితాల్లో ఈ కళాశాల నుంచి విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో ర్యాంకులు సాధించారు. ఈ మేరకు కళాశాలలో సోమవారం విద్యాసంస్థల చైర్మన్ రామసుబ్బయ్య ర్యాంకులు సాధించిన విద్యార్థులను సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఎంపీసీలో రేయాన్ బేగం 466 మార్కులతో రాష్ట్ర స్థాయిలో నాల్గవ ర్యాంకు, ఇంటర్ ఫస్టియర్ బైపీసీలో సాయి అవంతిక 435 మార్కులతో నాల్గవ ర్యాంకు, సెకండర్ బైపీసీలో రోహిత్ 986 మార్కులు, ఎంపీసీ సెకండియర్‌లో ఆయేషా 980 మార్కులు సాధించారన్నారు. మొత్తంగా ఫస్ట్ ఇయర్‌లో 93 శాతం, సెకండియర్‌లో అన్ని గ్రూపుల్లో కలిపి 96 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలేజీ డైరెక్టర్ సునీల్, వైస్ ప్రిన్సిపాల్ అజయ్, పాల్గొన్నారు.

## జగద్గిరిగుట్ట సమస్యలపై ప్రజావాణిలో సిపిఐ ఫిర్యాదు



చింతల్ సర్కిల్ ఉపకమిషనర్ లావణ్యకు వినతిపత్రం సమర్పిస్తున్న సిపిఐ జిల్లాకార్యదర్శి ఉమా మహేశ్, కుత్బుల్లాపూర్ మండల హరినాథ్‌రావు తదితరులు

**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త**

చింతల్ సర్కిల్ పరిధిలోని జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని మెయిన్‌రోడ్డు, హెచ్‌ఎంటికి వెళ్లేదారిలో రోడ్డు విస్తరణ పోగా మిగిలిన షెడ్డువేయడం వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని సిపిఐ పార్టీ నాయకులు ఆందోళన వ్యక్తంచేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేశ్, మండల సహాయ కార్యదర్శి హరినాథ్‌రావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు నర్సింహ్మారెడ్డి, ప్రజానాట్య మండలి అధ్యక్షులు బాబు, సిపిఐ నాయకులు కృష్ణ,ఇమాం, ఆమెల్, పెంటయ్య, రవిలు ఈమేరకు సర్కిల్ ఉపకమిషనర్ లావణ్యకు వివిధ సమస్యలపై ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.

## నల్లకుంట శంకరమఠం వద్ద చలివేంద్రం ప్రారంభం

**చిక్కడపల్లి ఏప్రిల్ 13 ( ప్రభాతవార్త ) :** ఎండలు మండుతున్న వేళ బాటసారుల దాహార్తిని తీర్చేందుకు నల్లకుంటలోని శంకర మఠం వద్ద గాయత్రి మహిళా వాకర్స్ క్లబ్ , అవోపా హైదరాబాద్ కమిటీ సంయుక్తంగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సోమవారం బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు చాతిరి పార్థసారథి ప్రారంభించారు. కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ ఎంజిఎఫ్ చైర్ పర్సన్ ఏ.రామలింగేశ్వర రావు, గోక మంగళ, కరణం బాబు, హర్ష, నరసింహ, రాజి, వాసు మాధవరెడ్డి తదితరులు పాల్గొని సేవా కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఈ చలివేంద్రం ద్వారా ప్రతిరోజూ ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం వొకటినర్ర వరకు వరకు బాటసారులకు స్వచ్ఛమైన మంచినీరు, చల్లని మజ్జిగ , రస్నా,రాస్నా, అంబలి అందజేస్తున్నారు.

## శాస్త్రీయ సంగీతంతో అలరించిన సంధ్యా రాగ లహరి



సంధ్యా రాగ లహరి కార్యక్రమంలో గానం చేసిన వారిని అభినందిస్తున్న వసుధ మూర్తి, లక్ష్మణ మూర్తి

**చిక్కడపల్లి ఏప్రిల్ 13 ( ప్రభాతవార్త):** శ్రీ సాయి శృతి మ్యూజిక్ అకాడమీలో సోమవారం నిర్వహించిన సంధ్యా రాగ లహరి విద్యార్థుల ప్రతిభా ప్రదర్శన సంగీత ప్రియులను మంత్రముగ్ధులను చేసింది. సోమవారం అకాడమీ రెండవ ఎడిషన్ కన్సర్ట్ సిరీస్‌లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు తమ గాత్ర, వాయిద్య నైపుణ్యంతో అలరించారు.ప్రతిభాపాటవాల ప్రదర్శన లో ముఖ్యంగా విద్యార్థులు ఖుషిత, వర్షిత మరియు మణిదీప్ శివ కార్తికేయలు ప్రదర్శించిన సంకీర్తనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. శాస్త్రీయ, భక్తి, సినీ, వాయిద్య , సంగీతాల మేళవింపుగా సాగిన ఈ ప్రదర్శన సభికులను ఆకట్టుకుంది. విద్యార్థుల అంకితభావం, వారు నేర్చుకున్న క్రమశిక్షణ ప్రతి ప్రదర్శనలోనూ ప్రతిబింబించింది. అకాడమీ వ్యవస్థాపక డైరెక్టర్ వసుధామూర్తి, ప్రిన్సిపాల్ జి.లక్ష్మణ మూర్తి మాట్లాడుతూ విద్యార్థులలో ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇటువంటి వేదికలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. కేవలం తరగతులకే పరిమితం కాకుండా, ప్రత్యక్షంగా ప్రేక్షకుల ముందు ప్రదర్శన ఇవ్వడం వల్ల వారిలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లి దండ్రులు, స్థానిక సంగీత అభిమానులు పాల్గొన్నారు.

## ఒకే దేశం ఒక ఎన్నికతోనే మహిళా సాధికారిత : ఎమ్మెల్సీఅద్దంకి దయాకర్

**బేగంపేట ఏప్రిల్ 13,ప్రభాతవార్త**

మహిళా సాధికారిత సాధించినప్పుడే ఒకే దేశం ఒకే ఎన్నిక పూర్తి స్థాయిలో ఫల ప్రదం అవుతుందని, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ అన్నారు.భారతదేశం ప్రజాస్వామ్య భవిష్యత్ 2029నాటికి ఒకే దేశం ఒకే ఎన్నిక అనే అంశంపై బేగంపేట ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఒక రోజు జాతీయ కార్యశాల అద్దంకి ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మాట్లాడుతూ..కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు,వివిధ రాజకీయ పార్టీలు ఒకే దేశం ఒకే ఎన్నిక అనే అంశంపై ఆలోచన చేస్తున్న సమయంలో ఈ కార్యశాల ఏర్పాటు చేయడం ఎంతో సముయోచితంగా ఉందన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అప్పియా చిన్నమ్మ మాట్లాడుతూ తమ కళాశాలలో ఇలాంటి కార్యక్రమం ఏర్పాటు చేయడాన్ని అభినందించారు.దేశ వ్యాప్తంగా పలు అభిప్రాయాలను స్వీకరించడం కోసం ఈ కార్యక్రమాన్ని రూపొందించామని ప్రాజెక్టు డైరెక్టర్ డా.కమల అన్నారు.విభిన్న భాషలు,సంప్రదాయాలు ,జాతుల వారు ఉన్న ప్రజాస్వామ్య భారత దేశంలో ఈ భావన ఎంత వరకు సాధ్యమో ఆలోచన చేయాల్సిన అవసరం ఉందని రాజనీతి శాస్త్ర విభాగ అధ్యక్షెఉలు డా.ఎం.రామాచారి అభిప్రాయపడ్డారు.అభివృద్ధి చెందుతున్న దశలో ఉన్న మన దేశానికి ఒక సారి ఎన్నికలు నిర్వహించడం ఆర్థికంగా ఎంతో మేలు చేకూరుస్తుందని కళాశాల రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెల్ కన్వీనర్ కస్తూరి శ్రీనివాస్ అన్నారు.పంజాబ్ యూనివర్శిటీ ప్రొ.అశుతోష్‌కుమార్,కళింగ యూనివర్శిటీ ప్రొఫెసర్ శ్రద్దావర్మా, ప్రొ.ఈశ్వరయ్య, డా.హెచ్.వాగీషన్,నల్సార్ యూనివర్శిటీ ప్రొఫెసర్ మాడభూషి శ్రీధర్,తదితరులు పాల్గొని కీలకమైన అంశాలను ప్రస్తావించారు.డా.సంద్యారాణి వందన సమర్పణ చేసారు.



,ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్.

### సంగీతం, నృత్యం ద్వారా ఆధ్యాత్మికతను పెంపొందించడం అభినందనీయం : ఉప్పల శ్రీనివాస్‌గుప్త

**చిక్కడపల్లి, ఏప్రిల్ 13ప్రభాతవార్త :** కళలు సమాజానికి మార్గదర్శకాలని, సంగీతం, నృత్యం ద్వారా ఆధ్యాత్మికతను పెంపొందించడం అభినందనీయమని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. సోమవారం శిఖరం ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో చిక్కడపల్లి త్యాగరాయ గానసభ ప్రధాన వేదికపై సంగీతనృత్య ప్రార్థన సేవాభూషణ్ పురస్కారాల ప్రదానం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఉప్పల శ్రీనివాస్ గుప్త జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజ సేవలో భాగంగా కళాకారులను గుర్తించి ప్రోత్సహించడం ఎంతో గొప్ప విషయమన్నారు. సాంస్కృతిక వైభవాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. వివిధ రంగాల్లో విశేష ప్రతిభ కనబరిచిన పలువురు కళాకారులకు ఈ సందర్భంగా సేవాభూషణ్ పురస్కారాలను అందజేసి ఘనంగా సత్కరించారు. అనంతరం కళాకారులు ప్రదర్శించిన సంగీత, నృత్య రూపకాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో శ్రీపురం ఆర్ట్ థియేటర్స్ ప్రతినిధులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, నాయకులు మరియు పెద్ద సంఖ్యలో కళాకారులు, కళాభిమానులు పాల్గొన్నారు.



చిక్కడపల్లి త్యాగరాయగానసభలో సంగీతనృత్య ప్రార్థన సేవాభూషణ్ పురస్కారాల ప్రదానం చేస్తున్న అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త

## ప్రభుత్వం ఎక్సైజ్ కానిస్టేబుళ్ల బదిలీలు చేపట్టడం సంతోషం

**-బిసి పొలిటికల్ జెఎసి డిమాండ్**

**సైఫాబాద్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:** గత 8 ఏళ్ళకుపైగా బదిలీలకు నోచుకుని ఎక్సైజ్ కానిస్టేబుళ్ల బదిలీల ప్రక్రియను తెలంగాణ ప్రజా ప్రభుత్వం చేపట్టడం సంతోషకరమని బిసి పొలిటికల్ జెఎసి రాష్ట్ర ఛైర్మన్ రాచాల యుగంధర్‌గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. గతంలో తమ జెఎసి ఎక్సైజ్ శాఖలో పెండింగ్‌లో ఉన్న బదిలీల ప్రక్రియను చేపట్టాలని సిఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఎక్సైజ్ శాఖ మంత్రి, ప్రిన్సిపల్ సెక్రటరీకి వినతి పత్రాలను అందజేయడం జరిగిందన్నారు. సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ జెఎసి విజ్ఞప్తి మేరకు రెండు వేల మందికి ప్రయోజనం చేకూరే విధంగా బదిలీలు చేపట్టిన సిఎం, రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి, కమిషనర్ కు ధన్యవాదాలు తెలిపారు. అలాగే కమిషనర్ హరికిరణ్‌పై జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. ఐఎఎస్ స్థాయి అధికారులపై ఆవిధంగా మాట్లాడటం ఎక్కడ జరగదని, ఒక వేళ హరికిరణ్ తప్పుగా వ్యాఖ్యలు చేస్తే ఖండిస్తామన్నారు. కేవలం హరికిరణ్‌ను టార్గెట్ చేసేవిధంగా ఆయన వ్యాఖ్యాలను ట్రోల్ చేస్తున్నట్లుగా తాము భావిస్తున్నామన్నారు. ఈ వ్యవహారంలో అక్రమంగా ప్రమోషనల్ వచ్చిన లచ్చిరెడ్డి ఎక్కువగా ట్రోల్ చేసి పెన్‌డౌన్ చేస్తామని మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో నాలుగేళ్ళు కనిపించకుండా పోయిన లచ్చిరెడ్డి నేడు నీతి వ్యాఖ్యలు చేయడం, ప్రభుత్వం కళ్లుగప్పి వేతనం పొందడం జరిగిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఉద్యోగుల మనోభావాలను దెబ్బతీసిన లచ్చిరెడ్డికి 4 ఏళ్ళపాటు మెడికల్ లీవ్ ఏ విధంగా మంజూరు చేస్తారని ఆయన ప్రశ్నించారు. లచ్చిరెడ్డి అక్రమ పదోన్నతిపై ప్రభుత్వం స్పందించకపోతే హైకోర్టులో రిట్ ఫిటిషన్ వేయడం జరుగుతుందని, ఆయన అక్రమాలకు పాల్పడినట్లు అక్రమాల చిట్టా తమ దగ్గర ఉందని యుగంధర్‌గౌడ్ హెచ్చరించారు. హరికిరణ్‌పై జరుగుతున్న కుట్రల వ్యవహారంలో ప్రభుత్వం స్పందించి విచారణ చేపట్టాలని, అలాగే లచ్చిరెడ్డి అక్రమాలపైన కూడా విచారణ చేపట్టి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న యుగేంధర్‌గౌడ్

## తూతూమంత్రంగా ప్రజావాణి...పట్టని అధికారులు

- వెక్కిరిస్తున్న ఖాళీ కుర్చీలు
- వెనుదిరుగుతున్న జనాలు

**చాంద్రాయణగుట్ట, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి ప్రహసనంగా మారింది. అధికారులు తూతూమంత్రంగా నిర్వహిస్తున్నారు. ప్రజలు సైతం పెద్దంగా స్పందించటం లేదు. దీంతో అధికారులు నిర్లక్ష్యం పెరిగిపోతుంది. జీహెచ్‌ఎంసిలోని సర్కిల్ కార్యాలయాలు, జోనల్ కమిషనర్ కార్యాలయాలలో ప్రతి సోమవారం ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ప్రజావాణి నిర్వహించాలి. అయితే సర్కిల్ కార్యాలయాల డిప్యూటీ కమిషనర్లు క్షేత్రస్థాయి పర్యటనల పేరుతో కార్యాలయానికి దూరంగా ఉంటున్నారు. సిబ్బంది కొరత కారణంగా ప్రజావాణిని పర్యవేక్షించే నాథుడు కరువైయ్యాడు. స్థానిక ప్రజలు సమస్యలతో ప్రజావాణి వద్దకు వస్తే ఖాళీ కుర్చీలు దర్శనమిస్తున్నాయి. గంటకు పైగా నిరీక్షించినా అర్జీలు స్వీకరించేందుకు ఉద్యోగులు రావటం లేదు. జీహెచ్‌ఎంసిలోని చార్మినార్, రాజేంద్రనగర్ జోన్లు, సర్కిల్ కార్యాలయాలు ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. కొత్తగా ఏర్పాటు చేసిన సర్కిల్ కార్యాలయాలలో సమస్య ఎక్కువగా ఉంది. ఇక ప్రజావాణిలో సమస్యలను స్వీకరించినా అవి ఎంత వరకు పరిష్కరించారో తెలుపటం లేదు. దీంతో ప్రజావాణిపై ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లింది. సమస్యలను వివరించేందుకు ముందుకు రావటం లేదు. పాతబస్తీకి చెందిన ఒక ప్రజాప్రతినిధి సాక్షాత్ రాష్ట్ర అసెంబ్లీలోనే ప్రజావాణిపై పెదవి విరాచారు. అధికారులలో సమస్యను పరిష్కరించే చిత్తశుద్ధి కొరవడటం వంటి పలు కారణాలు ప్రజావాణికి స్పందన కరువైయ్యింది. దీనికి తోడు ఉన్నతాధికారులు పర్యవేక్షణ లేకపోవటం పట్టీపట్టనట్లుగా జరుగుతుంది. ఒక్కోవారం అసలు అర్జీలే రావటం లేదు. ఉదాహరణకు నర్కి పూల్‌బాగ్‌లోని చార్మినార్ జోనల్ కార్యాలయంలో తరచూ ఈ సంఘటన చోటు చేసుకుంటుంది. తాజాగా సోమవారం జరిగిన ప్రజావాణిలో ప్రజల నుండి జీరో ఫిర్యాదులు వచ్చాయి. దాదాపు రెండున్నర గంటల పాటు అధికారులు తమ విధులను వదిలేసి సమస్యలు, ఫిర్యాదుల కోసం వేచి చూశారు.అదేవిధంగా జంగమ్మెట్ సర్కిల్ కార్యాలయం లో డీసీ, ఉద్యోగులు లేక ఖాళీ కుర్చీ దర్శన మిచ్చింది. ఫిర్యాదుతో అక్కడికి వచ్చిన స్థానిక ప్రజలు అధికారుల కోసం గంటల తరబడి నిరీక్షించి ఉసూరు మంటూ వెను దిరిగారు. జీహెచ్‌ఎంసి కమిషనర్ ఆర్వీకర్ణన్ ప్రజావా ణిపై ప్రత్యేక చొరవ చూపాలని, ప్రతి సోమవారం జరిగే ప్రజావాణిలో అందిన ఫిర్యాదులు, పరిష్కారాలపై ఎప్ప టికప్పుడు సమీక్షించాలని స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్ర జలు అభిప్రాయపడుతున్నారు. అపుడే గుడ్డి కన్నులో మెల్లకన్నులా ప్రజావాణికి కొంత వరకైన స్పందన లభిస్తుందంటున్నారు.



జంగమ్మెట్ సర్కిల్ ప్రజావాణిలో వెక్కిరిస్తున్న ఖాళీ కుర్చీ

## ప్రతి ఏడాది వంద కోట్లతో వివిధ సేవా కార్యక్రమాలను చేపడతున్నాం

### ఆర్య వైశ్య ఇండస్ట్రీయల్ ఫోరం నూతన కమిటి ప్రకటన

**సైఫాబాద్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త:**

అఖిల భారత ఆర్య వైశ్య ఇండస్ట్రీయల్ ఫోరంలోని 500 మంది పారిశ్రామిక వేత్తలు ప్రతి ఏడాది వందకోట్ల రూపాయలతో వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని ఫోరంకు నూతనంగా ఎన్నికైన కమిటి తెలిపింది. ఈ ఐదు వందల పారి శ్రామిక వేత్తలు 50 వేల కోట్ల రూపాయలు టర్నోవర్ చేస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రతి ఏడాది వివిధ రూపాల్లో కోట్లాది రూపాయలు పన్నులు చెల్లిస్తున్నారని కమిటి ప్రతినిధులు తెలిపారు. సోమవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కమిటీ నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సి.హెచ్.భవాని సురేష్, పడగంటి అనిల్‌కుమార్, సంయుక్త కార్యదర్శి నెలంటి వంశీ, కోశాధికారి బొగ్గర శివకుమార్ మాట్లాడుతూ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్రకు చెందిన ఆర్యవైశ్య పారిశ్రామిక వేతలు తమ ఫోరంలో సభ్యులుగా ఉన్నారని, పరిశ్రమల్లో పది శాతం మంది మాత్రమే ఆర్యవైశ్యులు పనిచేస్తున్నారని, మిగిలిన 90 మంది ఇతర కులస్తులను ఉన్నారని తెలిపారు. ప్రత్యేక్షంగా లక్షన్నర మంది తమ సంస్థల్లో ఉద్యోగాలు చేస్తుంటే పరోక్షంగా లక్షన్నర కుటుంబాలు కూడా పనిచేస్తున్నాయని వివరించారు. ప్రస్తుతం తమ ఫోరంలో ఉన్న 500 మంది సభ్యులను 750కి పెంచడమే లక్ష్యమని, నూతన టెక్నాలజీతో పారిశ్రామిక రంగాన్ని మరింతగా బలోపేతం చేస్తామని, యువ పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తామన్నారు. కొత్తగా ఎన్నికైన ఫోరం ఈ నెల నుంచి 2028 మార్చి వరకు కొనసాగుతుందన్నారు. ఈ సమావేశంలో ఫోరం ప్రతినిధులు విజయ్‌కుమార్‌గుప్తా, బాలకృష్ణ, కిషోర్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న భవానిసురేష్

## అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించిన ఓయూ వైస్ ఛాన్సెలర్

**తార్నాక, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :**

ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 నుండి 20 వరకు నిర్వహించే అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా రూపొందించిన పోస్టర్, పాంప్లెట్ ను సోమవారం ఒ.యూ విసి.చాంబర్‌లో ఒ.యూ వైస్ చాన్స్‌లర్ ప్రొ.కుమూర్ మొలుగరం, జిల్లా అగ్నిమాపక అధికారి ఎ. శ్రీదాస్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైస్ చాన్స్‌లర్ మాట్లాడుతూ అగ్నిప్రమాదాల నివారణపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహించడం ఎంతో అవసరమని తెలిపారు. చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీసే అవకాశమున్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.జిల్లా అగ్నిమాపక అధికారి॥ ఎ. శ్రీదాస్ మాట్లాడుతూ ఏప్రిల్ 14 నుండి 20 వరకు నిర్వహించనున్న వివిధ అవగాహన కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. అగ్నిప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అత్యవసర సమయంలో పాటించాల్సిన చర్యలపై సవివరంగా వివరించారు.ఈ కార్యక్రమంలో మౌలాలి అగ్నిమాపక కేంద్రాధికారి కె. రామకృష్ణా రెడ్డి, సికింద్రాబాద్ అగ్నిమాపక కేంద్రాధికారి ఎస్. శంకర్, మౌలాలి అగ్నిమాపక కేంద్రానికి చెందిన లీడింగ్ ఫైర్ ఫైటర్స్ పి. గోవిందు, ఎ. సాయి కిరణ్ తదితర సిబ్బంది పాల్గొన్నారు. అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా ప్రజల్లో భద్రతపై చైతన్యం పెంపొందించేందుకు పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.



అగ్నిమాపక వారోత్సవాల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వైస్ చాన్స్‌లర్ ప్రొ.కుమూర్ మొలుగరం,చిత్రంలో జిల్లా అగ్నిమాపక అధికారి ఎ. శ్రీదాస్ తదితరులు

## గ్రామగ్రామాన బహుజన మహనీయుల ఉత్సవాలు నిర్వహించాలి

**చిక్కడపల్లి ఏప్రిల్ 13 (ప్రభాతవార్త ) :** దేశంలోని అణగారిన వర్గాల విముక్తి కోసం పోరాడిన సామాజిక విప్లవకారుల జయంతి, వర్ధంతి ఉత్సవాలను ఈ నెలలో గ్రామగ్రామాన ఘనంగా నిర్వహించాలని బహుజన లెఫ్ట్ పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు దండి వెంకట్ పిలుపునిచ్చారు. సోమవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన కార్యకర్తల సమావేశంలో ప్రసంగించారు. ముఖ్యంగా ఏప్రిల్ 14న డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ జయంతి వేడుకలను ప్రజలంతా భాగస్వాములై విజయవంతం చేయాలని కోరింది.వేల ఏళ్లుగా ఆస్తి హక్కు, పాలనా అధికారం లేక అణచివేతకు గురైన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు మరియు మహిళల ఆత్మగౌరవం కోసం పోరాడిన మహనీయుల స్మరణార్థం ఏప్రిల్ మాసాన్ని బహుజన మాసంగా జరుపుకోవాలన్నారు. ఈ నెలలో అనేక మంది విప్లవకారుల జయంతి, వర్ధంతులు ఉండటం విశేషమని ఆయన పేర్కొన్నారు. సర్వాయి పాపన్న గౌడ్, దొడ్డి కొమురయ్య, ఛత్రపతి శివాజీ, బాబు జగ్జీవన్ రామ్, చంద్ర రాజేశ్వర రావు, రాహుల్ సాంకృత్యాయన్, బీపీ మండల్, జార్జిరెడ్డి, కందుకూరి వీరేశలింగం వంటి మహనీయుల పోరాట స్ఫూర్తిని చాటిచెప్పాలన్నారు.ఫూలే, అంబేద్కర్ ఆశించిన సామాజిక న్యాయం, ఆర్థిక సమానత్వం నేటికీ సాకారం కాలేదు. అగ్రవర్ణ పెట్టుబడిదారీ పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్, టీడీపీ వంటి శక్తుల వల్లే బహుజనులకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం దక్కడం లేదు" అని దండి వెంకట్ విమర్శించారు. రాజ్యాంగబద్ధమైన సామాజిక న్యాయం కోసం, శ్రామిక ప్రజాస్వామ్య ప్రత్యామ్నాయ రాజ్యాధికార సాధనే లక్ష్యంగా బహుజన శక్తులన్నీ ఏకం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని జై భీమ్ లాల్ సలాం నినాదంతో ముందుకు సాగాలని కోరారు.



ప్రసంగిస్తున్న బహుజన లెఫ్ట్ పార్టీ( బహుజన కమ్యూనిస్టు) తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు దండి వెంకట్

## ధర్మవాణిలో పెండింగ్ సమస్యలు పరిష్కారం



దేవాదాయ,ధర్మాధాయశాఖ కమిషనర్ హనుమంత్‌రావును కలిసిన అర్చక జె.ఎ.సిప్రతినిధులు

**బేగంబజార్,ఏప్రిల్ 13ప్రభాతవార్త:**

దేవాదాయ ధర్మదాయశాఖ- ప్రతి సోమవారం నిర్వహించే ధర్మవాణి ద్వారా పెండింగ్‌లో సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని దేవాదాయ ధర్మశాఖకమీషనర్ హనుమంత్‌రావు అన్నారు.బొగ్గులకుంటలోని దేవాదాశాఖ కమీషనర్ కార్యాలయంలోనిర్వహించిన ధర్మవాణిలో అర్చకులతోపాటు దేవాదాయశాఖకు వినతి పత్రాలను అందచేశారు. సమర్ధవంతంగా పరిష్కారం చూపుతున్నట్లు చెప్పారు.మహబూబ్‌నగర్ జిల్లా ఉమామహేశ్వరందేవాలయంలో రికార్డ్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న జైపాల్‌కు కారుణ్య నియామకం కింద గత మూడు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఆర్డర్‌ను కమీషనర్ హనుమంత్‌రావు చేతుల మీదుగాఅర్చక ఉద్యోగ జెఏసి సమక్షంలో అందచేశారు.అలాగే కంపాస్ గ్రౌండ్ సంబంధించిన, పాలసీ, అంశంపై కమీషనర్ ప్రిన్సిపల్ సెక్రటరీతో చర్చించి, భవిష్యత్తులో కారుణ్యనియామాకాలు పొందేవారికి కూడా గ్రాంట్-ఇన్-ఎయిడ్ ద్వారా జీతాలు అందే విధంగా చర్యలు తీసుకుంటామని హామిఇచ్చారు.హన్‌మంత్‌రావు భాద్యతలు చేపట్టిన తర్వాత అర్చక ఉద్యోగుల సమస్యలు త్వరితగతినపరిష్కారం అవుతున్నాయని అర్చక ఉద్యోగ జెఏసి అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలోజె.ఏ.సి నాయకులు చైర్మన్ గంగు ఉపేంద్రశర్మ,కన్వీనర్ పరాశరం రవీంనరదాచార్యులు, అధ్యక్షులు కాందూరి కృష్ణమాచారి,కార్యనిర్వాహక అధ్యక్షులు అగ్నిహోత్రం చంద్రశేఖరశర్మ,సీనియర్ నాయకులు రత్నాకర్ శర్మ,శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

### నిమ్స్‌లో మహనీయుల జయంతి ఉత్సవాలు ప్రారంభం



బక్కి వెంకటయ్యను సన్మానిస్తున్న డాక్టర్ నగరి బీరప్ప

**జూబ్లీహిల్స్, ఏప్రిల్ 13, ప్రభాతవార్తః**

నిమ్స్ ఆసుపత్రిలో ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహనీయుల జయంతి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య, ఆల్ ఇండియా దళిత్ సేనా అధ్యక్షుడు జేబి రాజు, సింగరేణి కొల్లియరీస్ కంపెనీ లిమిటెడ్ మాజీ ఛైర్మన్, ఎండీ బలరాం నాయక్ తదితరులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా దేశానికి విశిష్ట సేవలందించిన మహనీయులకు నిమ్స్ డైరెక్టర్ నగరి బీరప్ప పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నిమ్మ సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ రిజిస్ట్రార్ శాంతి వీర్, లైసన్ అధికారి రవికుమార్, మీడియా రిలేషన్ అధికారి సత్యగౌడ్, ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ అధ్యక్షురాలు కేజియా, ప్రధాన కార్యదర్శి సేవాలాల్ తటదితరులు పాల్గొన్నారు.

### ప్రజాసమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి



ఆలయ అభివృద్ధి పనులకు భూమి పూజ చేస్తున్న పొన్న వెంకటరమణ, ప్రతినిధులు

**చాంద్రాయణగుట్ట, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :**

ప్రజా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు భారతీయ జనతా పార్టీ భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షులు పొన్న వెంకటరమణ తెలిపారు. హరిబౌలి డివిజన్ రాజ్‌పాల్ నగర్‌లోని శ్రీ సోమేశ్వరస్వామి దేవాలయంలో సుమారు రూ.8లక్షల నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులకు రాజు పంతులు మంత్రోచ్చారణల మధ్య భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ హరిబౌలి డివిజన్లోని ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. బస్తీలలో ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ముఖ్యంగా ఆలయాలు, సామాజిక భవనాలు, రహదారులు, మురుగునీటి వ్యవస్థ, విద్యుత్ వంటి కనీస వసతుల కల్పనకు ప్రాధాన్యతనిస్తున్నట్లు వెల్లడించారు.కార్య క్రమంలో గోల్కొండ నవీన్,వినోద్,రాజ పంతులు పాల్గొన్నారు.

## గచ్చిబౌలి పిజెఆర్ ఫ్లైఓవర్ మీద రోడ్డు ప్రమాదం

**యువకుడు మృతి - మరో యువకుడికి తీవ్ర గాయాలు**

**గచ్చిబౌలి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త**

టిఫిన్ చేసేందుకని రెండు ద్విచక్రవాహనాల మీద ఐటి కారిడార్‌కు వచ్చిన నలుగురు స్నేహితుల్లో ఇద్దరు రోడ్డు ప్రమాదానికి గురికాగా, అందులో ఒకరు చనిపోగా.. మరొకరు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో మృత్యువుతో పోరాడుతున్నారు. గచ్చిబౌలి పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబందించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం శ్రీకాకులం జిల్లాకు చెందిన పిల్లి కళ్యాణ్ (28) హాఫీజ్‌పేట్ పరిధిలోని మార్తాండనగర్‌లో నివాసం ఉంటూ ప్రైవేటు ఉద్యోగం చేస్తున్నాడు. కాగా శనివారం ఇతని వద్దకు స్నేహితులైన గణేష్, పుప్పాలగూడలో నివాసం ఉంటూ ప్రైవేటు ఉద్యోగం చేస్తున్న వికాస్ కుమార్ నేపక్(25), భరత్‌కుమార్‌లు వచ్చారు. వీరంతా కలిసి ఆదివారం తెల్లవారు జామున 4 గంటల ప్రాంతంలో టిఫిన్ చేసేందుకు నలుగురు స్నేహితులు బయటకు వచ్చారు. భరత్‌కుమార్ నడుపుతున్న (ఒడి07ఏఎం8238) బైక్ మీద వికాస్ కుమార్ నేపక్ కూర్చోగా, గణేష్ నడుపుతున్న (ఏపి10 బిఎం8151) బైక్ మీద కళ్యాణ్ కూర్చొని నలుగురు కలిసి హాఫీజ్‌పేట్ నుంచి నానక్‌రాంగూడకు వెళ్లారు. అక్కడ టిఫిన్ కనిపించకపోవడంతో తిరిగి హాఫీజ్‌పేట్ వైపు వాహనాలు మళ్లించారు. భరత్‌కుమార్, వికాస్‌ల బైక్ ముందు వెళ్తుండగా, గణేష్, కళ్యాణ్‌ల బైక్ వారిని అనుసరించసాగింది. అ క్రమంలో మార్గమధ్యలో గచ్చిబౌలి పిజెఆర్ ఫ్లైఓవర్ వద్ద భరత్‌కుమార్ బైక్‌ను వేగంగా, నిర్లక్ష్యంగా నడుపడంతో ఒక్కసారిగా అదుపుతప్పి రోడ్డు డివైడర్‌ను ఢీకొట్టింది. దీంతో భరత్‌కుమార్, వికాస్‌లు బైక్ మీద నుంచి ఎగిరి కిందపడ్డారు. ఈ ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు కావడంతో వెనక బైక్ మీద ఉన్న స్నేహితులు ఇద్దరిని ఆసుపత్రికి తరలించారు. వికాస్ కుమార్ నేపక్ పరిస్థితి విషమంగా ఉండడంతో ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతిచెందినట్లు డాక్టర్లు ధృవీకరించారు. భరత్‌కుమార్ ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృత్యువుతో పోరాడుతున్నాడు. సమాచారం అందుకున్న గచ్చిబౌలి పోలీసులు వికాస్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## ఔటర్ రింగురోడ్డుపై పల్టీ కొట్టిన కారు యువతి మృతి

**గచ్చిబౌలి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** ఔటర్ రింగురోడ్డు మీద వేగంగా వెళ్తున్న కారు అదుపుతప్పి పల్టీ కొట్టడంతో అందులో ఉన్న యువతి తీవ్ర గాయాలతో మృతిచెందింది. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం... సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు లో నివాసం ఉండే ఆయూబ్ ఆలీ కుటుంబంతో నివాసం ఉంటున్నాడు. కాగా ఈనెల 12వ తేదీన మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో డిగ్రీ రెండవ సంవత్సరం చదువుతున్న ఇతని పెద్దకుమార్తె అంజుమ్(18), రెండవ కుమార్తె జైనాబ్(12)లు కారులో వండర్ లా చుసేందుకు బయటకు వెళ్లారు. కారు (టిఎస్ 15 ఎఫ్‌జీ4737)ను మహ్మద్ అబ్దుల్ ముక్తాదార్(20) నడుపుతున్నాడు. ఈ క్రమంలో ఔటర్ రింగురోడ్డు వట్టినాగుపల్లి పరిధిలోని నియో పోలీస్ సమీపంలో ముక్తాదార్ కారును ముందు వెళ్తున్న లారీని ఓవర్ టేక్ చేసే క్రమంలో లారీకి తగిలించాడు. దీంతో ఒక్కసారిగా కారు పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలైన అంజుమ్ మృతి చెందగా, చిన్న కుమార్తె జైనాబ్, డ్రైవర్ ముక్తాదార్‌కు గాయాలు కావడంతో వారిని సమీపంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న గచ్చిబౌలి పోలీసులు మృతిచెందిన జైనాబ్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## జూబ్లీహిల్స్‌లో సవతి తండ్రి వేధింపులు

**జూబ్లీహిల్స్, ఏప్రిల్ 13, ప్రభాతవార్తః**

జూబ్లీహిల్స్‌లో ఓ యువతిని ఆమె సవతి తండ్రి వేధించిన ఘటన వెలుగులోకి వచ్చింది. బాధితురాలు(23) ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం, బాధితురాలి తండ్రి మరణించిన తర్వాత ఆమె తల్లి బచ్చలి విజయను వివాహం చేసుకుంది. చిన్నతనంలోనే అతడు అసభ్యంగా ప్రవర్తించడంతో అప్పట్లో మెడిపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి అతన్ని జైలుకు తరలించారు. ఇటీవల మళ్లీ ఆమెపై అసభ్యంగా ప్రవర్తిస్తూ దగ్గర కావడానికి ప్రయత్నించాడని, ఈ నెల 8న ఇంటికి వచ్చి బలవంతంగా తనతో నిద్రించాలని ఒత్తిడి చేసినట్లు ఫిర్యాదులో పేర్కొంది. ఈ విషయం తల్లికి చెప్పగా అతడు ఇద్దరిపై దాడి చేశాడు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి అందజేస్తున్న దృశ్యం

## విజేతలకు నగదు బహుమతి అందజేత

**సిద్దిపేట అర్బన్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని సహస్ర స్కూల్, అల్లెన్ సంయుక్తంగా గత నెల 29న నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో సహస్ర స్కూల్ విద్యార్థులతోపాటు పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొని పరీక్ష రాశారు. టాలెంట్ టెస్ట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు టిపిసిసి సభ్యులు, బిఎన్ఆర్‌కెఎస్ రాష్ట్ర అధ్యక్షులు దరిపల్లి చంద్రం బహుమతి అందజేశారు. 5వ తరగతిలో పారిపల్లి అద్వైతారెడ్డి, చైత్రమారెడ్డి(ఎస్‌హెచ్ఎస్) ప్రథమ, ద్వితీయ బహుమతులను అందుకున్నారు. 6వ తరగతిలో కొర్ర ప్రణవ్‌చౌహాన్(ఎస్‌హెచ్ఎస్), అక్షజ్ వంగపల్లి ప్రథమ, ద్వితీయ బహుమతులను, 7వ తరగతిలో కె.అశ్విత్‌రెడ్డి, శ్రీజ బస్వరాజ్ (ఎస్‌హెచ్ఎస్) ప్రథమ, ద్వితీయ బహుమతులను అందుకున్నారు. 8వ తరగతిలో గజ్జెల అర్జున్‌రెడ్డి, పోతుగంటి ద్రోణ ప్రథమ, ద్వితీయ బహుమతులను గెలుచుకున్నారు. మొదటి బహుమతిగా రూ.10 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.5 వేలు సహస్ర స్కూల్ యాజమాన్యం బహుమతిగా ఇవ్వగా దరిపల్లి చంద్రం చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో సహస్ర స్కూల్ కరస్పాండెంట్ శ్రవణ్, డైరెక్టర్ హారిక, ప్రిన్సిపల్ రాఘవేందర్, అల్లెన్ ఇన్స్టిట్యూట్ సౌత్ ఇండియా అధినేత నాగార్జున, స్టేట్ హెడ్ శౌరితో పాటు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కెవిపిఎస్ డైరీ ఆవిష్కరణ


కెవిపిఎస్ డైరీని ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ సరిత

**మర్కుక్, ఏప్రిల్ 13 (ప్రభాతవార్త):** తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం కెవిపిఎస్ డైరీని తహసీల్దార్ సరిత ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కెవిపిఎస్ సామాజిక కుల వివక్ష వ్యతిరేక ఉద్యమాల్లో ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ గజ్వేల్ డివిజన్ అధ్యక్షుడు పొట్టోళ్ల దాసు, మండల అధ్యక్షుడు పరశురాములు, నాయకులు గీసు మల్లేశం, దుబాయ్ పరశురాములు, మొంది స్వామి ఉన్నారు.

## ప్రత్యేక సదుపాయాలతో తెలంగాణ పబ్లిక్ స్కూల్

### -జిల్లా విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి


మాట్లాడుతున్న డీఈవో శ్రీనివాస్‌రెడ్డి

**మర్కుక్, ఏప్రిల్ 13 (ప్రభాతవార్త):** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రత్యేక సదుపాయాలతో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు కానుందని సిద్దిపేట జిల్లా విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. సోమవారం మర్కుక్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన తల్లిదండ్రుల సమావేశంకు వారు ముఖ్య అతిథులుగా హాజరై రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించనున్న తెలంగాణ పబ్లిక్ స్కూల్‌లో ఏర్పాటు చేసే సదుపాయాల పట్ల విద్యార్థుల తల్లిదండ్రుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ పబ్లిక్ స్కూల్‌లో విశాలమైన తరగతి గదులు, ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు, క్రీడల కోసం ఆటస్థలం, లైబ్రరీ, లాబోరేటరీలు, రవాణా సౌకర్యము, నాణ్యమైన విద్యతో పాటు భోజనం, పలు ప్రత్యేక సదుపాయాలతో ఈ పబ్లిక్ స్కూల్‌ను ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటరాములు, సెక్టోరియల్ ఆఫీసర్ రామస్వామి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు వెంకటేశం, స్థానిక సర్పంచ్ రాణి మల్లేశం, ఉపసర్పంచ్ మహేష్, వార్డు సభ్యులు పుట్ట రవి, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్లు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## తోర్నాలలో 'అరైవ్-అలైవ్'


ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎస్ఐ, సర్పంచ్ తదితరులు

**ధూళిమిట్ట, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :** ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా రోడ్డు భద్రత వారోత్సవాలు సందర్భంగా రోడ్డు ప్రమాదాలను నివారించడం, ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడం లక్ష్యంగా 'అరైవ్ – అలైవ్'(రోడ్ సేఫ్టీ) కార్యక్రమాన్ని సోమవారం మండలంలోని తోర్నాల గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ చొప్పరి రాము ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. కార్యక్రమానికి మద్దూరు ఎస్ఐ ఎండి ఆసిఫ్ ముఖ్య అతిథిగా హాజరై గ్రామస్థులకు రోడ్డు భద్రతపై వివిధ సూచనలు చేశారు. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని, మద్యం తాగి వాహనం నడపకూడదని, వేగంగా వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో రోడ్డు భద్రతకు సంబంధించిన ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డ్ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## గిర్మాపూర్‌లో గ్రామసభ

**వర్గల్, ఏప్రిల్ 13 (ప్రభాతవార్త):** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం మండల పరిధిలోని గిర్మాపూర్ గ్రామంలో సర్పంచ్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈసందర్భంగా పంచాయతీ కార్యదర్శి రాజేశ్వరి ప్రజలతో రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజలు రోడ్డు భద్రతా మార్గదర్శకాలను పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు. వాహనాలు నడిపే సమయంలో మొబైల్ ఫోన్ మాట్లాడవద్దని, కారులో ప్రయాణించే సమయంలో సీటు బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. కార్యక్రమం లో ఉపసర్పంచ్ గుండుకాడి హేమలత జ్ఞానేశ్వర్, వార్డు సభ్యులు, అంగన్వాడీ టీచర్, ఆశవర్కర్లు, పిహెచ్‌సి వైద్యులు, పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న పంచాయతీ కార్యదర్శి రాజేశ్వరి

# టిఎస్‌యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**నారాయణఖేడ్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త**

టిఎస్‌యుటిఎఫ్ 13 ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సోమవారం బస్సు డిపో వెనక పతావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు కాశీనాథ్ జాదవ్ హాజరై మాట్లాడుతూ 1974 ఆగస్టు 10వ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ స్థాపన జరిగిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నేటివిటి, బలవంతపు రిటైర్మెంట్లు, పని గంటలు, పనిదినాలు పెంచటానికి వ్యతిరేకంగా, రీగ్రూపింగ్ స్కేల్స్ సాధన, ఆటోమేటిక్ అడ్వాన్స్మెంట్ స్కీమ్, అప్రెంటిస్ విధానం రద్దు, 2002 దీనిది అన్ ట్రైన్ ద్వారా నియమకమైన స్పెషల్ విద్యా వలంటీర్లకి పాత పెన్షన్ విధానం, నోషనల్ ఇంక్రిమెంటు, 2009లో ఉపాధ్యాయులకు పదోన్నతులు ఇప్పించడంలో యూటిఎఫ్ కృషి చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఉద్యోగులకు 30 శాతం ఫిట్‌మెంట్, పిఆర్సి సాధన, 2024లో పదోన్నతులు సాధించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌యుటిఎఫ్ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి బి.ఏసప్ప, నరేష్ నరసయ్య, హరిసింగ్, నారాయణ ఖేడ్ డివిజన్ పరిధిలోని వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏసుదాస్, శ్రీరామ్‌నాయక్, జ్యోతి లింగం, రాములు, విట్టల్, నర్సింలు, కేతావత్ రవీందర్, కోల శివకుమార్, అంజయ్య, జావీద్, మహేష్, టిఎస్‌యుటిఎఫ్ నాయకులు సంగయ్య, బసవరాజ్, కాశీరాం, నాగయ్య, యాదయ్య, దత్తురాం తుకారం, గంగ మోహన్ శ్యామ్‌రావు, పట్లోళ్ల సంజీవ్‌కుమార్, రామ్మోహన్, సిద్దుస్వామి, పండరి, సూర్యకాంత్, విజయ్ పాల్, సర్దార్, మారుతి రావు, దేవిసింగ్, పాల్గొన్నారు.


జెండా ఎగురవేస్తున్న టీఎస్‌యూటీఎఫ్ నాయకులు


మాట్లాడుతున్న సిఐ సుమన్ కుమార్

## రోడ్డు సేఫ్టీపై అవగాహన

**కొండాపూర్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** మండల పరిధిలోని గంగారం గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కొండాపూర్ పోలీస్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచుల సహకారంతో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని గుంతలు పడిన రోడ్లను డాంబర్‌తో పూడ్చి మరమ్మతులు చేపట్టారు. అనంతరం గ్రామసభ ఏర్పాటు చేసి ట్రాఫిక్ నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ సుమన్, ఎస్ఐ సోమేశ్వరి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజల ప్రాణాలను రక్షించాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ చేపట్టిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, వాహనదారులు హెల్మెట్ ధరించాలన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ సరిత అశోక్, ఉప సర్పంచ్ సంతోష్ శేఖర్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

**జహీరాబాద్‌లో...**



వాహనదారుడికి హెల్మెట్ ధరింపచేస్తున్న డిఎస్‌పి సైదా నాయక్

**జహీరాబాద్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం జహీరాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో అరైవ్‌అలైవ్ కార్యక్రమం నిర్వహించి వాహన చోదకులకు అవగాహన కల్పించారు. పట్టణంలోని 2వ వార్డు భారత్‌నగర్, 3వ వార్డు పస్తాపూర్‌లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమానికి జహీరాబాద్ డిఎస్‌పి సైదానాయక్, సిఐ శివలింగం, టౌన్ ఎస్ఐ వినయ్‌కుమార్, శ్రీనివాస్‌రెడ్డి హాజరై వాహనదారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మహ్మద్ యూనుస్, వైస్ చైర్మన్ శిరీష సురేందర్‌రెడ్డి, ఆర్టీసి డిపో మేనేజర్ స్వామి, ఏరియా ఆసుపత్రి డాక్టర్ జ్యోతి, 3వ వార్డు కౌనిలర్ శ్రీధర్‌రెడ్డి, ఎంవీఐ వెంకటయ్యలు హాజరయ్యారు. రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా వాహనదారులకు, ప్రయాణీకులతో ప్రతిజ్ఞ చేయిం చారు. రోడ్డు భద్రతపై పాటల ద్వార సాంస్కృతిక కార్యక్రమాలతో అవగాహన కల్పించారు.

**మొగుడంపల్లిలో...**

**మొగుడంపల్లి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు రోడ్డు నిబంధనలు పాటిస్తూ ప్రయాణం చేస్తే రోడ్డు ప్రమాదాలకు దూరంగా ఉంటామని ఎస్ఐ రాజేందర్‌రెడ్డి సూచించారు. సోమవారం మండల కేంద్రమైన మొగుడంపల్లిలోని ఓ ఫంక్షన్ హాల్‌లో అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ నిర్లక్ష్యం, అతివేగం, ట్రాఫిక్ నియమాలు పాటించకపోవడంతోనే రోడ్డు ప్రమాదాలకు ఆస్కారం ఉంటుందని గుర్తు చేశారు. హెల్మెట్, సీటు బెల్టు ధరించి వాహనాలు రోడ్డెక్కించాలని వాహన చోదకులకు సూచించారు. మద్యం సేవించి వాహనాలు తోలరాదన్నారు. గ్రామాల్లో రోడ్డు సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ మహేష్, నాయకులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, అధికారులు, వాహన చోదకులు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎస్ఐ, సర్పంచ్‌లు



మాట్లాడుతున్న బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి

## పాలనలో మహిళలకు భాగస్వామ్యం కల్పించడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం : గోదావరి అంజిరెడ్డి

**సంగారెడ్డి టౌన్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** మహిళలతో ఇండ్లు చక్కబడ్డట్లు వారి పాలనతో దేశం స్థిరంగా నడుస్తుందని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షురాలు చిన్నమైల్ గోదావరి అంజిరెడ్డి అన్నారు. సోమవారం సంగారెడ్డిలోని పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో గోదావరి మాట్లాడుతూ దశాబ్దాలుగా మహిళా రిజర్వేషన్ల గురించి మాట్లాడుకున్నామే తప్పితే అమలుకు నోచుకోలేదని, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దాన్ని కార్యరూపం దాల్చేలా చర్యలు తీసుకున్నారని ఆనందం వ్యక్తం చేశారు. మహిళలకు 33 శాతం రాజకీయ రిజర్వేషన్‌లతో మహిళలు తమ వాయిస్‌ను నేరుగా చట్టసభల్లో వినిపించే అవకాశం ఉంటుందన్నారు. రానున్న సంవత్సరం మహిళలను లబ్ధిదారులుగా కాకుండా పాలనలో భాగస్వాములుగా నిలబెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. కార్యక్రమంలో మహిళా మోర్చా అధ్యక్షురాలు మీనా గౌడ్, తేజ, జోస్నా, కావ్య పాల్గొన్నారు.

## కొత్తూర్‌లో సిసి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ


సిసి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

**జహీరాబాద్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొత్తూర్(బి) గ్రామంలో 15 లక్షల ఎన్ఆర్ఈజిఎస్, పంచాయతీ నిధులతో సిసి రోడ్డు, సైడ్ డ్రైన్‌ల నిర్మాణానికి ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి పనుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ గుండప్ప, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు తట్టు నారాయణ, గ్రామ సర్పంచ్ మహాదేవి మల్లికార్జున్, ఉప సర్పంచ్ మోసిన్, మండల మహిళా అధ్యక్షురాలు సరస్వతిరెడ్డి, ఆయా గ్రామల సర్పంచ్‌లు మచ్చేందర్, మోహన్ రాథోడ్, భీమ్‌రావు నాయక్, మాజీ సర్పంచ్‌ల చిన్నరెడ్డి, జగదీశ్, నాయకులు రమేష్‌రెడ్డి, బాబు, శ్రీకాంత్, నర్సింలు, శివకుమార్, నబియోద్దిన్, ప్రశాత్‌రెడ్డి, సమయ్య, పావనాథ్, పాపయ్య, బొప్ప బాల్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, ఇమ్రాన్, కలెబ, సంగమేశ్వర్, అలిగి రాజు, సమద్, తైఫిక్, సిరాజోద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

## కేతకి ఆలయానికి ఎకరం భూమి విరాళం

**ఝరాసంగం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని శ్రీకేతకి సంగమేశ్వర స్వామి ఆలయానికి కర్ణాటకలోని హుమ్నాబాద్‌కు చెందిన దత్తు కుమార్ చిద్రి 1 ఎకరం 1 గుంట భూమిని ఆలయానికి సోమవారం విరాళంగా అందచేశారు. ఆలయం ముందుర ఉన్న సర్వే నంబర్ 12 ఆ, 8లోని 1 ఎకరం 1 గుంట భూమిని ఆలయం పేరుపై రిజిస్ట్రేషన్ చేయించి ఆలయ కార్యనిర్వాహణ అధికారి శివరుద్రప్పకు రిజిస్ట్రేషన్ పత్రాలను అందచేశారు. అంతకుముందు ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా దత్తు కుమార్ చిద్రి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు హనుమంతరావుపాటిల్, వసంత్‌కుమార్‌చిద్ర పాల్గొన్నారు.


ఆలయానికి ఎకరం గుంట భూమి రిజిస్ట్రేషన్ పత్రాలు అందచేస్తున్న దృశ్యం

# ఘనంగా అభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట

**గజ్వేల్ టౌన్, ఏప్రిల్ 13(ప్రభాతవార్త):** మండల పరిధిలోని శేరిపల్లి గ్రామంలో పునర్ నిర్మించిన ఆలయంలో శ్రీఅభయాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని మూడు రోజులుగా సర్పంచ్ గజ్జల అరుణ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా సోమవారం గణపతి పూజ, హోమం, నవగ్రహ ప్రతిష్ట తదితర పూజా కార్యక్రమాలను పురోహితులు శ్రీనివాస్‌శర్మ వేదమంత్రోశ్చరణల మధ్య వైభవంగా నిర్వహించడం జరిగింది. ప్రతిష్టా మహోత్సవానికి విచ్చేసి స్వామి వారిని దర్శించుకున్న బిఆర్ఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్, డిసిసి అధ్యక్షురాలు ఆంక్షరెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పెద్దిరెడ్డి అశోక్‌రెడ్డి, ఏఎంసి వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, డైరెక్టర్ సుఖేందర్‌రెడ్డి, అనంతరావుపల్లి సర్పంచ్ శ్యామల మల్లేశం యాదవ్‌లను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సత్కరించారు. మూడు రోజులుగా నిర్వహిస్తున్న ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు గజ్జల మల్లికార్జున్‌రెడ్డి మహా ప్రసాదం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గజ్జల కొండల్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు తాళ్ల మల్లేశం, మంద ఆంజనేయులు, మంద రాజాగౌడ్, మాజీ సర్పంచ్ గజ్జల బాల్‌రెడ్డి, గుండగారి నరేందర్‌రెడ్డి, మంద ఎల్లాగౌడ్, మంద బిక్షపతిగౌడ్, అత్తిలి ప్రవీణ్, గజ్జల నరసింహారెడ్డి, భూపాల్‌రెడ్డి, వట్టిపల్లి నర్సాగౌడ్, రాజుచారి, మంద బిక్షపతిగౌడ్, రమేష్, స్వామిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.


శ్రీ అభయాంజనేయస్వామినికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం


ఆంక్షరెడ్డిని సన్మానించిన ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు

## పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### -డిసిసి అధ్యక్షురాలు తూంకుంట ఆంక్షరెడ్డి

**మర్కుక్, ఏప్రిల్ 13(ప్రభాతవార్త):** పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షురాలు తూంకుంట ఆంక్షరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని పాములపర్తి గ్రామంలో గచ్చుబాయి మహేష్‌గౌడ్, మంగి నర్సింలుకు చెందిన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశానికి హాజరై మాట్లాడారు. గజ్వేల్ నియోజకవర్గంలో ఇప్పటి వరకు 3వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లను కేటాయిస్తామని తెలిపారు. ప్రత్యేకంగా మహిళా సాధికారత లక్ష్యంగా సిఎం రేవంత్‌రెడ్డి దృష్టి సారించగా మహిళల చేతుల్లోనే కుటుంబ ఆర్థిక స్థితి బాగుంటాయనే లక్ష్యంతో మహిళల పేరిట ప్రభుత్వ పథకాలను కేటాయిస్తున్నట్లు పేర్కొన్నారు. కొత్త రేషన్‌కార్డుల మంజూరుతో పాటు పాత రేషన్ కార్డులలో సభ్యులను చేర్చి ప్రతి కుటుంబానికి సన్న బియ్యం పంపిణీ, పంట రుణమాఫీ, రైతుభరోసా, గృహజ్యోతి, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాలను అమలుచేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిరుమల్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కనకయ్యగౌడ్, దేగల నర్సింలు, మంగి కిషన్, లక్ష్మణ్, కొండల్‌రెడ్డి, రాజయ్య, రాజేష్, వేణుగోపాల్ పాల్గొన్నారు.

## ప్రజలకు మేలు చేకూర్చే పార్టీ కాంగ్రెస్...

**గజ్వేల్ టౌన్, ఏప్రిల్ 13 (ప్రభాతవార్త):** అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూర్చే పార్టీ కాంగ్రెస్ అని డిసిసి అధ్యక్షురాలు తూంకుంట ఆంక్షరెడ్డి అన్నారు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌లోని 16వ వార్డులోగల అంగడిపేట హనుమాన్ దేవాలయం వద్ద సిసి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నరేందర్‌రెడ్డి, కౌన్సిలర్ నాయిని సత్యలక్ష్మి యాదగిరి, ఏఎంసి వైస్‌చైర్మన్ సర్దార్‌ఖాన్, నాచారం దేవస్థానం డైరెక్టర్ జగ్గయ్యగారి శేఖర్, కొమురవెల్లి ఆలయ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మొనగారి రాజు, ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, నాయకులు సిద్ది బిక్షపతి, సుఖేందర్‌రెడ్డి, గాడిపల్లి శ్రీనివాస్, మతీన్, జంగం రమేష్, కొండల్‌రెడ్డి, పోచయ్య, నాగరాజు, ప్రేమ్‌కుమార్, దూబకుంట లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**నంగునూర్, ఏప్రిల్ 13,ప్రభాతవార్త :** మండల పరిధిలోని మైసంపల్లి గ్రామానికి చెందిన గౌరబోయిన లింగం కుమారుడు ప్రమాదంలో మృతి చెందడం పట్ల యువ నాయకులు వంగ రాజేశ్వర్‌రెడ్డి తీవ్ర సంతాపం తెలియజేశారు. బాధిత కుటుంబానికి తక్షణ సాయం కింద రూ.5 వేల ఆర్థిక సహాయం అందించారు. కుటుంబీకులు ధైర్యంగా ఉండాలని కోరారు.

## రోడ్డు నిబంధనలు పాటించాలి : సిఐ


మాట్లాడుతున్న సిఐ శ్రీను

**హుస్నాబాద్ రూరల్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :** మండలంలోని పోతారం గ్రామంలో అరైవ్ అలైవ్‌లో భాగంగా సోమవారం ట్రాఫిక్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హుస్నాబాద్ సిఐ కొండ్ర శ్రీను హాజరై గ్రామస్తులకు, వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీను మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన ఉండాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు వాహనానికి సంబంధించిన పత్రాలను వెంట ఉంచుకోవాలని సూచించారు. ప్రమాద రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని, ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్, ఉపసర్పంచ్, ప్రజాప్రతినిధులు, పోలీసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పిడిచెడ్‌లో రోడ్డు భద్రతా అవగాహన సదస్సు


మాట్లాడుతున్న సిఐలు

**గజ్వేల్ టౌన్, ఏప్రిల్ 13 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని పిడిచెడ్ గ్రామంలో సోమవారం అరైవ్ అలైవ్ రోడ్డు భద్రతా అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గజ్వేల్ ట్రాఫిక్ సిఐ ఎం.మురళి, టౌన్ సిఐ ఏ.రవికుమార్ హాజరై ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనదారులు ప్రతిఒక్కరూ హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. గ్రామంలో రోడ్డు భద్రతను పర్యవేక్షించేందుకు సర్పంచ్, ఉపసర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, ప్రభుత్వ ఉపాధ్యాయులు, ఏఎన్ఎం, ఆశావర్కర్లు, గ్రామ యువతతో కలిసి ప్రత్యేకంగా రోడ్డు భద్రత కమిటీని ఏర్పాటు చేశారు. అనంతరం గ్రామ ప్రజలతో రోడ్డు భద్రత నియమాలను పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. అలాగే గ్రామ సర్పంచ్ సహకారంతో గ్రామంలో రోడ్డుపై ఏర్పడిన గుంతలను పూడ్చివేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఐ సిహెచ్.ముత్యంరాజు, ఎస్ఐ నవీన్, గ్రామ సర్పంచ్ పెద్దిరెడ్డి అశోక్‌రెడ్డి, ఉపసర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిబంధనలు పాటిద్దాం : ఎస్ఐ

**అల్లాదుర్గం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటిస్తూ ప్రయాణం చేస్తే రోడ్డు ప్రమాదాలకు దూరంగా ఉంటామని ఎస్ఐ శంకర్ అన్నారు. ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం గడిపెద్దాపూర్‌లో సర్పంచ్ హరికృష్ణ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శంకర్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సర్పంచ్‌తోపాటు 10 మంది కలిసి కమిటీలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. వాట్సప్ కాల్ ద్వార పోలీసు సిబ్బంది, ప్రత్యేక అధికారులతో రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు.



గడిపెద్దాపూర్‌లో మాట్లాడుతున్న ఎస్ఐ శంకర్

# భూములు ఇచ్చిన రైతులకు ప్లాట్లు కేటాయించాలి

### ఎఫ్‌డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

**ములుగు, ఏప్రిల్ 13 (ప్రభాతవార్త):** అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన రేవంత్ ప్రభుత్వం రైతులను గోసపెడుతుందని, మార్కెట్‌యార్డు కోసం భూములు ఇచ్చిన ప్రతి రైతు కుటుంబానికి ఇంటి స్థలాలను కేటాయించాలని మాజీ ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి డిమాండ్‌చేశారు. సోమవారం ములుగు మండల పరిధిలోని వంటిమామిడి మార్కెట్‌యార్డు స్థలంలో డిసిసిబి మాజీ డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, భూములు కోల్పోయిన రైతులతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మార్కెట్ యార్డు విస్తరణ కోసం రైతుల నుండి 82 ఎకరాల భూమిని సేకరించడం జరిగిందని, రైతులకు ఒక్కో ఎకరానికి రూ.8.50 లక్షలతో పాటు 250 గజాల ప్లాట్ ఇస్తామని చెప్పి రైతుల నుండి అప్పటి జిల్లా కలెక్టర్ వెంకట్రాంరెడ్డి చెప్పడంతో స్వచ్ఛందంగా భూములు ఇచ్చారని తెలిపారు. అప్పటి కాంగ్రెస్ ప్రతిపక్ష నాయకులు కొంత మంది రైతులను మభ్యపెట్టి కోర్టు కేసులు వేయడం వల్ల ప్లాట్లను అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం కేటాయించలేకపోయిందని అన్నారు. రైతులకు ప్లాట్లు కేటాయించకుండా అధికారులు భూమిని చదును చేయడం ఏమిటని ప్రశ్నించారు. అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల ప్రతి విషయంలో మోసం చేస్తుందని, రైతుల పట్ల చిత్తశుద్ధి ఉంటే వెంటనే రైతులకు 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులతో కలిసి పనులను అడ్డుకొని రాజీవ్ రహదారిని దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. రైతుల వద్ద తీసుకున్న భూమిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తారో చెప్పకుండానే చదును చేయడం పద్ధతి కాదన్నారు. డిపిఆర్ లేకుండా 100 కోట్లతో అభివృద్ధి చేస్తామని చెప్పడం కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తూ మరో కుట్రకు తెరలేపుతుందని తెలిపారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మార్కెట్ అభివృద్ధికి 100 కోట్ల రూపాయల డిపిఆర్‌ను తయారుచేసి నిధులను మంజూరు చేసి భూములో అడుగుపెట్టాలన్నారు. భూములు ఇవ్వలేమని కోర్టును ఆశ్రయించిన రైతులను ప్రభుత్వం ఒప్పించాలని కోరారు. మార్కెట్ అభివృద్ధి జరిగితే మా ప్రాంతం బాగుంటుందని కోట్ల రూపాయల విలువైన భూములను ఇచ్చిన రైతులకు న్యాయం జరిగేంత వరకు ఉద్యమిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ హంస మహేష్, మాజీ వైస్ ఎంపిపి దేవేందర్‌రెడ్డి, రైతు కమిటీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, మాజీ సర్పంచ్ మల్లేష్, మాజీ ఎంపిటిసి లింగ హరిబాబు, సీనియర్ నాయకులు చంద్రశేఖర్, బిఆర్ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ కొమ్ము నవీన్, ఏనుగు బాపిరెడ్డి, కనకేష్, అశోక్, నూనె వెంకట్‌యాదవ్, బలవంత్, సుదర్శన్‌రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి


మాట్లాడుతున్న ఎస్సై మధుకర్ రెడ్డి

## మైనర్లకు వాహనాలు ఇవ్వద్దు : ఎస్ఐ

**శివ్వంపేట, ఏప్రిల్ 13 (ప్రభాతవార్త):** తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వద్దని ఎస్సై మధుకర్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర పోలీస్ శాఖ చేపట్టిన అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా శివ్వంపేటతోపాటు అన్ని గ్రామాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం నిర్వహించిన గ్రామసభల్లో పోలీస్ సిబ్బంది పాల్గొని ప్రజలకు రోడ్డు భద్రతపై సూచనలు ఇచ్చారు. శివ్వంపేట గ్రామసభలో పాల్గొన్న ఎస్ఐ మధుకర్‌రెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. అలాగే ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, డ్రంక్ అండ్ డ్రైవ్‌కు దూరంగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాజిపేట వెంకటేశ్వర్, ఎంపీడీఓ వెంకటలక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులకు హెల్మెట్ అందజేత


వాహనదారులకు హెల్మెట్లు పంపిణీ చేస్తున్న సర్పంచ్, ఎస్ఐ

**మునిపల్లి, ఏప్రిల్ 13 (ప్రభాతవార్త):** వాహనదారులకు హెల్మెట్ సురక్షితం అని ఎస్సై రాజేష్‌నాయక్ అన్నారు. సోమవారం మునిపల్లి మండలం అల్లాపూర్‌లో గ్రామస్తులకు, వాహనదారులకు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. సర్పంచ్ అంకెనపల్లి నారాయణ సొంత ఖర్చుతో కొనుగోలు చేసిన హెల్మెట్‌లను ద్విచక్ర వాహనదారులకు ఎస్సై అందజేశారు. సర్పంచ్ నారాయణ మాట్లాడుతూ గ్రామస్తులు సురక్షితంగా ఉండాలన్న ధ్యేయంతో హెల్మెట్‌లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. రోడ్డు ప్రమాదల్లో ఎంతోమంది మృతి చెందారని హెల్మెట్ ధరించి వాహనాలు నడిపితే ప్రమాదాలు తగ్గే అవకాశాలు వుంటాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వార్డు సభ్యులకు శిక్షణ తరగతులు ప్రారంభం


వార్డు సభ్యులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్న దృశ్యం

**పుల్‌కల్, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** మండల పరిధిలోని 19 గ్రామ పంచాయతీలకు ఎన్నికైన వార్డు సభ్యులకు సోమవారం శిక్షణ తరగతులను మండల పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారరి ఆనంద మేరీ ప్రారంభించారు. మండలంలో 172 మంది వార్డు సభ్యులు ఉండగా మొదటి విడతగా 86 మందికి శిక్షణ ఇస్తున్నట్లు ఎంపిడిఓ పేర్కొన్నారు. 5 రోజుల పాటు వార్డు సభ్యులకు శిక్షణ ఇప్పిస్తామన్నారు. ఈ నెల 18వ తేదీవరకు మొదటి విడత శిక్షణ పూర్తవుతుందని ఆనందమేరీ వివరించారు

## విద్యా పర్యటనకు ఇంజనీరింగ్ విద్యార్థులు



ఎన్ఆర్ఎస్‌సిలో విద్యా పర్యటనలో ఇంజినీరింగ్ విద్యార్థులు

**కంది, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** మండలంలోని వ్యవసాయ ఇంజనీరింగ్ కళాశాలలో బిటెక్‌లో 4వ సంవత్సరంలో విద్యను అందుకుంటున్న 50 మంది విద్యార్థులు హైదరాబాద్‌లోని జీడిమెట్లలోని నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్(ఎన్ఆర్ఎస్‌సి)కి విద్యా పర్యటన నిమిత్తం చేరుకున్నారు. ఎన్ఆర్ఎస్‌సి శాస్త్రవేత్త డాక్టర్ శివయ్య ఐఎస్ఆర్ఓ చరిత్ర, ఉపగ్రహ సాంకేతికత, రిమోట్ సెన్సింగ్ సూత్రాలు, వివిధరంగాలలో (వ్యవసాయం, వాతావరణ సూచనలు, నీటి వనరుల నిర్వహణ, రక్షణ, కమ్యూనికేషన్) వాటి వినియోగంపై వివరణ ఇచ్చారు. విద్యార్థులు ఉపగ్రహ మాడ్యూల్స్, యాంటెన్నా ద్వారా స్వీకరణ, డేటా ప్రాసెసింగ్ విధానాలు ప్రత్యక్షంగా పరిశీలించారు. కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ ఎం శ్రీనివాసులు, డాక్టర్ మధుసూదన్, డాక్టర్ యండి మజీద్ పాషాలు పాల్గొన్నారు.

## ఇంటర్ టాపర్‌కు సన్మానం

**రామాయంపేట, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :** భవిష్యత్తులో మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధించి గ్రామానికి తమ కుటుంబానికి పేరు ప్రతిష్ట తీసుకు రావాలని పద్మశాలి సంఘం అధ్యక్షుడు కట్ట ప్రభాకర్ పేర్కొన్నారు. సోమవారం ఉమ్మడి రామాయంపేట మండలం నందిగామ గ్రామం లో స్టేట్ టాపర్గా ఎంపికైన ఎంపీసీ విద్యార్థి అంబటి లోకేష్ ను ఘనంగా శాలువాతో సన్మానించి నగదు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయేకాలంలో మరిన్ని ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరాడు. ఓ నిరుపేద కుటుంబంలో జన్మించిన లోకేష్ తండ్రికి మాటలు రావు, తల్లి తన బిడ్డలను బీడిలు చుడుతూ పిల్లలను పోషిస్తుంది. ఇంతటి నిరుపేద ఇంట్లో ఆణిముత్యంలో ఇంటర్ మొదటి సంవత్సరంలోనే 470కి 466 మార్కులు సాధించి రాష్ట్రంలోనే నాలుగో ర్యాంకు పొందడం హర్షించదగ్గ విషయమని అన్నారు. రామాయంపేట ఉమ్మడి మండలానికి వన్నెతెచ్చిన నిరుపేద ఆణిముత్యాన్ని ప్రతిఒక్కరు ఆదర్శంగా తీసుకొని విద్యనిభ్యసించాలని ఆయన కోరాడు. ఈ కార్యక్రమంలో అంబటి లక్ష్మణ్, గట్టయ్య, మురళి, తిరుమల నాగరాజు, సిద్ధిరాములు, నర్సింలు, తిరుపతి ఉన్నారు.


విద్యార్థిని సన్మానిసుతన్న పద్మశాలి సంఘం అధ్యక్షుడు కట్ట ప్రభాకర్


ధర్మారం పిహెచ్‌సిలో వివరాలు తెలుసుకుంటున్న డిఎంహెచ్‌ఓ డాక్టర్ శ్రీరామ్

## ధర్మారం పిహెచ్‌సీలో డీఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీ

**రామాయంపేట, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :** మెదక్ జిల్లా డీఎంహెచ్ఓ డాక్టర్ శ్రీరామ్ రామాయంపేట మండలం ధర్మారం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని (పిహెచ్‌సీ) సోమవారం నాడు ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పిహెచ్‌సీలో నిర్వహిస్తున్న రికార్డులు, రిజిస్టర్లను సరిచూసి సేవలపై సమీక్ష నిర్వహించారు. పిహెచ్‌సీ ప్రాంగణంలోని పరిశుభ్రతను పరిశీలిస్తూ, రోగులకు అందిస్తున్న సేవలపై సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలతో నేరుగా మాట్లాడిన డీఎంహెచ్ఓ, మాతృపోషణ, ఆరోగ్యకరమైన ఆహారం, పరిశుభ్రత పాటించడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గర్భిణీలు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, ప్రభుత్వం అందిస్తున్న ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ వైశాలి, పిహెచ్‌సీ సిబ్బంది, సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## 8 మందికి సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**చౌటకూరు, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** అనారోగ్యాలకు గురైన మండలంలోని ఆయాగ్రామాలకు చెందిన 8 మందికి కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స అందుకునేందుకు 3 లక్షల 3వేల 5 వందల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నేత సుభాష్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పార్కల రాంరెడ్డి, పార్టీ మండల ఉపాధ్యక్షుడు కలాలి రామాగౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు వర్కల రమేష్, వార్డు సభ్యులు చక్రపాణి, కొజ్జ లక్ష్మయ్య, నేతలు కొల్కూరి మొగులయ్య, బర్కత్‌అలీ, మల్లప్ప పాల్గొన్నారు.

**బద్రిగూడెం వాసులకు...**

మండల పరిధిలోని బద్రిగూడెం పంచాయతీ పరిధిలోని మినీ అనిల్ కుమార్, బైరు నరోషలకు కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు చింత ఆంజనేయులు, మన్నె వినయ్, చింత చంద్రయ్యల రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి.దామోదర్ రాజనర్సింహా సూచనలమేరకు 13 మంది లబ్దిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణి చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మల్లేశం, కాంగ్రెస్ నాయకులు బైరు శ్రీనివాస్, బైరు మౌసయ్య, సెరి వీరేశం, కాలాలి రంగగౌడ్, సంతోష్, దుబాసి శ్రీనివాస్, బైరు భాస్కర్ పాల్గొన్నారు.

## మాల వర్గానికి కమ్యూనిటీ హాల్ నిర్మించాలి


మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్‌గౌడ్‌కు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

**గుమ్మడిదల ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని దోమడుగు వార్డుకు చెందిన మాల సామాజిక వర్గానికి కమ్యూనిటీ హాల్ నిర్మించాలని కోరుతూ మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్‌గౌడ్‌కు గ్రామస్తులు వినతిపత్రం సమర్పించారు. సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడానికి ప్రత్యేక భవనం అవసరం ఉందని వారు తెలిపారు. డా. బిఆర్ అంబేడ్కర్ యూత్ అసోసియేషన్ మాల సంఘం అధ్యక్షుడు పి. వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో కులస్థులు ఈ వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా స్పందించిన మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్‌గౌడ్ సమస్యను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు రాజశేఖర్, రమేష్, చక్రపాణి, కుమార్ గౌడ్, జైపాల్ రెడ్డి, అంబేడ్కర్ యూత్ అసోసియేషన్ సభ్యులు, మాల సంఘం పెద్దలు పాల్గొన్నారు.

**అంగన్‌వాడీ కేంద్రం వార్షికోత్సవ వేడుకలకు ఆహ్వానం....**

**గుమ్మడిదల ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** గుమ్మడిదల మున్సిపల్ పరిధిలో నిర్వహించనున్న అంగన్వాడి వార్షికోత్సవ వేడుకలకు మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్‌గౌడ్‌ను అంగన్‌వాడీ టీచర్లు ఆహ్వానించారు. ఈ నెల 17న మున్సిపల్ కేంద్రంలో జరిగే వార్షికోత్సవాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు. సోమవారం అంగన్‌వాడీ టీచర్ల బృందం చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్‌ను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్యక్రమంలో చిన్నారులు ప్రదర్శించే నాటికలు, నృత్యాలు, కథా విన్యాసాలు ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉంటాయని తెలిపారు. గ్రామ ప్రజలు, పెద్దలు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై పిల్లలను ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్యారెడ్డి, మున్సిపల్ కమిషనర్ దశరథ్, వార్డు కౌన్సిలర్లు సారెడ్డి పద్మ, గిద్దె విజయలక్ష్మి, చప్పటి పద్మ, తుపాకుల రాధిక, అభిశెట్టి రాజశేఖర్, సురభి కుమార్ గౌడ్, సద్ది జయపాల్ రెడ్డి, శ్రీచూర్ణం చక్రపాణి, బెంబడి సంజీవరెడ్డి పాల్గొన్నారు.

## మొగుడంపల్లిలో ఇందిరమ్మ ఇంట్లోకి గృహ ప్రవేశం

**మొగుడంపల్లి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో శేఖాపూర్ బక్కమ్మ నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటిని ప్రజాప్రతినిధులు ఇంటిని ప్రారంభించి గృహస్థులతో కలిసి గృహప్రవేశం చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహమ్మద్ మక్సూద్, ఎంపిడిఓ మహేష్, సర్పంచ్ రాజు, హర్షద్ పటేల్,, పంచాయితీ కార్యదర్శి మారుతి పాల్గొన్నారు.


మొగుడంపల్లిలో ఇందిరమ్మ ఇంటిని ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు


మాట్లాడుతున్న డీఎస్పీ ప్రసన్నకుమార్

## రోడ్డు భద్రత నియమాలు పాటించాలి : డిఎస్‌పి

పాపన్నపేట, ఏప్రిల్ 13, ప్రభాతవార్త : రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరు పాటించాలని మెదక్ డీఎస్పీ ప్రసన్నకుమార్ అన్నారు. సోమవారం కొత్తపల్లి గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రక్షాళనలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వాహనం నడిపే సమయాల్లో సెల్‌ఫోన్ ఉపయోగించవద్దని పేర్కొన్నారు. వాహనాల బ్రేకులు, లైట్లు, ఇతర పత్రాలు సరిగా ఉంచుకోవాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడిపితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డీటీఓ వెంకటస్వామి, రూరల్ సీఐ జార్జ్, ఎమ్మార్వో సతీష్ కుమార్, ఎస్సై శ్రీనివాస్ గౌడ్, సర్పంచి పద్మజగన్, ఆర్ అండ్ బీ డీఈ వెంకటేశం, ఆర్టీసీ డీఎం సురేఖ, ఎక్సైజ్ సీఐ నాగేశ్వర్ రావు, డిప్యూటీ ఎమ్మార్వో చరణ్ సింగ్, తదితరులున్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు గ్రామ కమిటీలు : ఆర్డీవో


మాట్లాడుతున్న ఆర్డీవో రమాదేవి

**రామాయంపేట, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :** రామాయంపేట మండలం ఝాన్సీలింగాపూర్ గ్రామంలో సోమవారం గ్రామసభను నిర్వహించారు. గ్రామ సభకు మెదక్ ఆర్డీవో రమాదేవి హాజరై ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ప్రజా పాలనప్రగతి ప్రణాళికలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ కార్యక్రమంపై ఈ సందర్భంగా ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలను పాటించాలని, మద్యం తాగి వాహనం నడపకూడదని, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం తప్పనిసరి అని సూచించారు. రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు గ్రామస్థాయిలో ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్డీవో రమాదేవి ప్రకటించారు. ఈ కమిటీలు ప్రజల్లో అవగాహన పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. గ్రామసభలో రామాయంపేట తహశీల్దార్ రజని కుమారి, ఎస్ఐ బాలరాజు, ఏఆర్టీఐ శ్రీనివాస్‌రావు, సర్పంచ్ మానెగల్ల రామకిష్టయ్య, స్థానిక ప్రజలు, పోలీస్ సిబ్బంది మరియు గ్రామ ప్రతినిధులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి


రోడ్డుపై ఉన్న గుంతలను పూడుస్తున్న పోలీసులు

**పెద్దశంకరంపేట, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్ జగదీష్, అల్లాదుర్గం సీఐ రేణుకారెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని అన్ని గ్రామాలలో గ్రామసభల ద్వారా రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు.. అదేవిధంగా స్థానిక రైతు వేదికలో నిర్వహించిన అవగాహన సదస్సులో సివిల్ సప్లై డీఎం జగదీష్, అల్లాదుర్గం సిఐ రేణుకారెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నియమాలను పాటించాలని, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం, కారులో ప్రయాణించేవారు సీట్ బెల్ట్ పెట్టుకోవడం అలవాటు చేసుకోవాలన్నారు. అలాగే మద్యం తాగి వాహనాలు నడపడం, మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ చేయడం ప్రమాదాలకు ప్రధాన కారణమని తెలిపారు. అనంతరం పట్టణంలో రోడ్డుపై ఏర్పడిన గుంతలను అధికారులు పూడ్చారు. కార్యక్రమంలో పట్టణ సర్పంచ్ జంగం రేణుక, ఎస్సై ప్రవీణ్ రెడ్డి, ఎంఈఓ శేఖర్ ,రిటైర్డ్ ఎంఈఓ వెంకటేశం, ఈవో వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నియమాలపై అవగాహన

**చిలిపిచెడ్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా గ్రామాల్లో అరైవ్ అలైవ్ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎస్సై నర్సింలు అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చిలిపిచెడ్‌తో పాటు మండలంలోని ఆయా గ్రామపంచాయతీలో సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించి రోడ్డు భద్రత నియమాలపై గ్రామస్థులకు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలను ప్రతి ఒక్కరూ పాటించి, రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలన్నారు. విధిగా ద్విచక్ర వాహనాదారులు హెల్మెట్, ఫోర్ వీలర్ సీటు బెల్టు తప్పనిసరిగా దరించాలన్నారు. కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు ,అధికారులు, కార్యదర్శులు, గ్రామస్థులు యువకులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎస్సై నర్సింలు


గ్రామ సభ నిర్వహిస్తున్న దృశ్యం

## రోడ్డు భద్రతపై గ్రామసభ

**కొల్చారం, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 'అరైవ్ అలైవ్' ద్వారా రోడ్డు భద్రతపై గ్రామసభ నిర్వహించారు. మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ ఆదేశాల మేరకు"రోడ్డు భద్రత మనందరి బాధ్యత – రోడ్డు ప్రమాదాలను నివారించి ప్రాణ రక్షణ కల్పిద్దాం" అనే నినాదంతో కొల్చారం మండలం నాయిని జలాల్పూర్ గ్రామపంచాయతీలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కొల్చారం ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా బేగం అధ్యక్షతన, సర్పంచ్ దేవిసింగ్, ఉపసర్పంచ్ నాయిని వెంకటనరసింహులు ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించి ప్రజలకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఉపసర్పంచ్ నాయిని వెంకట నరసింహులు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, సీటు బెల్టు ధరించాలన్నారు. రిటైర్డ్ టీచర్లు, మహిళలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో రోడ్డు భద్రత కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మోనిక, వార్డు సభ్యులు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ సత్యనారాయణ, ఆశా వర్కర్ నవనీత, అంగన్వాడీ టీచర్లు రమాదేవి, ధనమ్మ, వీఓఏ సమంత, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు

## రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

**కొల్చారం, ఏప్రిల్ 13 (ప్రభాతవార్త) :** సోమవారం కొల్చారం మండలం తుక్కాపూర్ గ్రామంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ దొడ్ల ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విపిఓ మహేష్ వాహనదారులు ప్రజలకు రోడ్డు భద్రతపై పలు సూచనలు చేశారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నియమాలను పాటించాలన్నారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రతపై గ్రామస్థులతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ, ఉపసర్పంచ్ ఆరె రవీందర్, అంగన్వాడీ సిబ్బంది, ఆశా వర్కర్లు, ఫీల్డ్ అసిస్టెంట్, పీడీఎస్ డీలర్, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకుందాం: సిఐ

**నర్సాపూర్ రూరల్ ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** రోడ్డు భద్రత విషయంలో ప్రజల్లో అవగాహన పెంచేందుకు గ్రామ పంచాయతీలలో పల్లె ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పోలీసులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ జాన్‌రెడ్డి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగులు, గ్రామస్తులతో రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ చేయించారు. కాగజ్ మద్దూర్‌లో సీఐ జాన్ రెడ్డి, రుస్తుంపేటలో ఎస్సై రంజిత్‌కుమార్, రెడ్డిపల్లిలో ఏఎస్ఐ ముజీబ్ అహ్మద్, చిన్నచింతకుంటలో ఏఎస్ఐ శివకుమార్ పాల్గొని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, పోలీస్ సిబ్బంది గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనాలు నడిపితే రూ.10 వేల జరిమానా


మాట్లాడుతున్న ఆర్టీఏ విజయలక్ష్మి

**కొల్చారం ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ దృష్టి సారించాలని మెదక్ ఆర్టీఏ విజయలక్ష్మి సూచించారు. సోమవారం కొల్చారం పోలీసుల ఆధ్వర్యంలో రాంపూర్ గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆర్టీఏ విజయలక్ష్మి, ఐసీడీఎస్ పీడీ హేమభార్గవి మాట్లాడారు. హెల్మెట్ లేకుండా వాహనం నడిపినా, మద్యం తాగి వాహనం నడిపినా రూ.10 వేలవరకు జరిమానా విధిస్తామని హెచ్చరించారు. 18 సంవత్సరాలు నిండనివారికి వాహనాలు ఇవ్వకూడదని, రోడ్డు నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. అనంతరం రోడ్డు భద్రతపై గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కొల్చారం తహసీల్దార్ శ్రీనివాస్ చారి, ఎస్సై మహమ్మద్ మొహీనుద్దీన్, ఐసీడీఎస్ సూపర్వైజర్ జయంతి, సర్పంచ్ నెల్లి రాజు, గ్రామస్తులు పోచయ్య, గోవర్ధన్‌రెడ్డి, కృష్ణ, వార్డు సభ్యులు, అంగన్వాడీ సిబ్బంది మల్లేశ్వరి, బాలమని, మంగమ్మ, సోమశేఖర్, ఆకుల కృష్ణ, యువజన విభాగం అధ్యక్షుడు సందీప్, ఉపాధ్యక్షుడు గురు ప్రసాద్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల హామీలను నెరవేర్చడమే ధ్యేయం - సర్పంచ్

**కొల్చారం ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే తన ప్రధాన ధ్యేయమని అప్పాజీపల్లి గ్రామ సర్పంచ్ నాయిని వెంకట్‌గౌడ్(గజినీ) తెలిపారు. అప్పాజీపల్లి గ్రామంలో ఎన్నికల సమయంలో ఆడపిల్ల పుట్టిన కుటుంబాలకు రూ.5,116 ప్రోత్సాహకంగా ఇస్తానని ఇచ్చిన మాటను ఆయన నిలబెట్టుకున్నారు. గ్రామానికి చెందిన శివలింగారి గ్యానేశ్వర్ దంపతులకు ఆడపిల్ల పుట్టడంతో వారికి సర్పంచ్ నాయిని వెంకట్‌గౌడ్ రూ.5,116 నగదు ప్రోత్సాహకంగా అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ చెలం నర్సింలు, వార్డ్ సభ్యులు సదాల నర్సింలు, మానేపల్లి సావిత్రి, కదూరి సుశీల, రామాంజం, పంచాయతీ కార్యదర్శి పణీంద్ర కృష్ణ పాల్గొన్నారు.

## ఎల్ఓసిల అందజేత

**పటాన్‌చెరు, ఏప్రిల్ 13,ప్రభాతవార్త :** పేదలకు ఆపన్న హస్తం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి అండగానిలుస్తోందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. బొల్లారం డివిజన్‌పరిధిలోని బీరప్ప బస్తీకి చెందిన కాజింఖాన్, బీరంగూడ డివిజన్ పరిధిలోని వందనపురి కాలనీకి చెందిన బండ ప్రభాకర్‌లు మెరుగైన చికిత్సకోసం ఎమ్మెల్యే జీఎంఆర్ ద్వారా సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం నుండి మంజూరైన ఒక లక్ష 90 వేల రూపాయల విలువైన ఎల్ఓసి పత్రాలను సోమవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో ఆయన అందచేశారు.

## ఇందిరమ్మ రాజ్యమంటేనే రైతులకు పండగ

**కొల్చారం, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** మంజీరా నుంచి చిన్న ఘనాపూర్ ఆయాకట్టుకు నీటి విడుదల జరగడానికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి సహా అన్ని వర్గాల ప్రజలకు పార్టీ మండల అధ్యక్షులు నాగులగారి మల్లేశంగౌడ్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సమస్యలను అర్థం చేసుకుని నీటి విడుదలకు చర్యలు తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంబంధిత శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, మెదక్ జిల్లా ఇంచార్జ్ మంత్రి వివేక్‌వెంకటస్వామి, హైదరాబాద్ మెట్రోవాటర్ బోర్డు అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ రైతుల పక్షాన నిలిచే పార్టీ అని పేర్కొన్నారు. ఈ నీటి విడుదలతో కొల్చారం మండల పరిధిలోని గ్రామాల రైతులకు ఎంతో ఉపయోగం కలుగుతుందన్నారు. నీటి విడుదల కోసం కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి సమక్షంలో మంత్రులు, అధికారులను కలిసి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఈ నీటి విడుదలకు అన్ని రాజకీయ పార్టీలు, అధికారులు, రైతులు కలిసి చేసిన కృషి ఫలితంగా ఇది సాధ్యమైందని పేర్కొంటూ అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.


మంత్రికి ధన్యవాదాలు తెలుపుతున్న రైతులు